# ఖానాపూర్ మండలంలో ఆగని మొరం దందా






జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం 24 సెప్టెంబర్ 2026 పేజీలు : 8






# చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలి

## చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలోని ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ విభాగంలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో ప్రభావితమైన చిన్నారులకు మెరుగైన వైద్యం అందేలా అన్ని చర్యలు తీసుకుంటు న్నామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. మంగ ళవారం రాత్రి పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రులను సందర్శించిన కలెక్టర్, అక్కడ చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. చిన్నారులకు అందుతున్న వైద్య సేవలు, అవసరమైన చికిత్స, మందులు, వైద్య ప ర్యవేక్షణ తదితర అంశాలపై వైద్యులను అడిగి తెలుసు కున్నారు.చిన్నారుల ఆరో గ్య పరిస్థితిని వైద్యులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు



# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రిమ్స్‌లో పసికందుల మృతి



- సీఎంకు ఫుట్బాల్ ఆడే సమయం ఉంటుంది కానీ రిమ్స్ ను సందర్శించే సమయం లేదా
- ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి స్థాయి సిబ్బందిని నియమించాలి
- ప్రభుత్వం ఆరోగ్య శ్రీ బకా యిలు తక్షణమే చెల్లించాలి
- గిరిజన గ్రామాలకు రోడ్ల సౌ కర్యం కల్పించాలి
- ప్రభుత్వం స్పందించకపోతే జిల్లాను ఘేరావ్ చ్చేస్తాం..తెలంగాణ రక్షణ సేనా చీఫ్ కల్వకుంట్ల కవిత

# గణపతి నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన బందోబస్తు




- బాసర జోన్ డీఐజీ ఆర్. భాస్కరన్
- రిమ్స్ ఘటనలో మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి
- నిమజ్జన ప్రాంతాల్లో భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- సీసీటీవీ, డ్రోన్ కెమెరాలతో నిమజ్జన కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలి
- పెనుగంగ నిమజ్జనప్రాంతం, రిమ్స్, కమాండ్ కంట్రోల్ సెంటర్, వన్ టౌన్ పోలీస్ స్టేష న్‌ను పరిశీలించిన డీఐజీ

## పీఆర్‌టీయూ టీఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక



నేరడిగొండ, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం పీఆర్‌టీయూ టీఎస్ నేరడిగొండ మండల నూతన కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా బిక్కులాల్, ప్రధాన కార్యదర్శిగా తానాజీ ఎన్నికయ్యారు.అలాగే అసోసియేట్ అధ్యక్షులుగా ఎస్. రామకృష్ణ, కె. సంతోష్‌కుమార్, మహిళా అసోసియేట్ అధ్యక్షులు గా మల్లేశ్వరి, మయూరి ఎంపికయ్యారు. మండల ఉపాధ్యక్షులుగా గంగాసింగ్, రాజేందర్, మహిళా ఉపాధ్యక్షులుగా సుగుణ, శారద బాధ్యతలు చేపట్టారు. కార్యదర్శులుగా వెంకటరమణ, చంద్రశేఖర్ మహిళా కార్యదర్శులుగా సంగీత, కమల ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన మండల కార్యవర్గ సభ్యులకు పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి టి. నరసింహస్వామి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, సంఘ బలోపేతానికి నూతన కార్యవర్గం అంకితభావంతో కృషి చేయాలని ఆకాంక్షించారు.

## వరుస దొంగతనాలకు పాల్పడుతున్న 6 గురు నిందితుల అరెస్టు..

**వారి వద్ద నుంచి 50,000/- రూపాయల నగదు, 2 బైక్ లు, 10 కిలోల కాపర్ వైర్ మరియు 5 సెల్ ఫోన్లును స్వాధీనం చేసుకున్న పోలీసులు.**



తాండూర్ సెప్టెంబర్ 23 ప్రజాజ్యోతి రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా (ఐపీఎస్), మంచిర్యాల డిసిపి ఏ. భాస్కర్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య ఆదేశాలతో తాండూర్, భీమిని, బెల్లంపల్లి, నెన్నెల్, తాళ్ల గురిజాల, తిర్యాని మరియు రెబ్బన పోలీస్ స్టేషన్ల పరిధిలో తాళం వేసిన ఇళ్ల లో, షాప్ ల లో మరియు వ్యవసాయ భూములలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ లను దొంగలించిన 06 గురు నిందితులను పట్టుకోని వారి వద్ద నుండి 50,000/- రూపాయల నగదు, 2 బైక్ లు, 10 కిలోల కాపర్ వైర్ మరియు 05 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి వారిని న్యాయ స్థానం ముందు హాజరు పరచడం జరుగుతుంది అని బెల్లంపల్లి కిరణ్ కుమార్ నిందితుల వివరాలను వెల్లడించారు వివరించారు పైన తెలిపిన నిందుతులను పట్టుకోవడంలో దాకచక్యంగా వ్యవహరించి, ప్రతిభ కనబరచిన తాండూర్,భీమిని మరియు తాండ్రూర్ మరియు వారికి సహకరించిన పోలీస్ సిబ్బందిని అభినందించడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి, నిందుతులను పట్టుకోవడానికి మరింతగా కృషి చేసిన అభినందించడం జరిగింది.బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్, పోలీసులకు క్యాష్ రివార్డ్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాండూర్ సీఐ ఎన్ దేవయ్య, తాండూర్ ఎస్సై కే ప్రసాద్ రావు, భీమిని ఎస్సై పి కోటేశ్వర్. తాండూర్ , భీమిని,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## పోన్కల్ భీష్మ గంగపుత్ర యూత్ ఆధ్వర్యంలో గణనాథుడికి 108 రకాల నైవేద్యాలు





మామడ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి) పోన్కల్ గ్రామంలో భీష్మ గంగపుత్ర యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా పోన్కల్ అంగడి బజారు నెలకొల్పిన గణేష్ మండపం వద్ద భీష్మ శ్రీ గంగపుత్ర యూత్ ఆధ్వర్యంలో గణనాథుడికి 108 రకాల నైవేద్యాలను భక్తులు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, గణపతి స్వామివారికి మహా హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువత, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. నిర్వాహకులు మాట్లాడు తూ గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, గణనాథుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## భక్తిశ్రద్ధలతో గణనాథుని నిమజ్జనం..

**యాపల్ గూడలో రూ. 52 వేలు పలికిన గణేష్ లడ్డు!**

**ఉత్సాహంగా సాగిన లడ్డూ వేలం పాట**

**- స్వామివారి ప్రసాదాన్ని దక్కించుకున్న నల్ల సంతోష్**



అదిలాబాద్ టౌన్, సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి )అదిలాబాద్ మండలం యాపల్ గూడ గ్రామంలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు ముగించుకున్న గణేష్ నిమజ్జన కార్యక్రమం బుధవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. శోభాయాత్రకు ముందు మండపం వద్ద గణపతి లడ్డూ వేలం పాటను నిర్వాహకులు ఘనంగా ప్రారంభించారు. ఈ వేలం పాటలో గ్రామానికి చెందిన పలువురు భక్తులు, గ్రామస్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని పోటీపడ్డారు. పోటీ తీవ్రంగా సాగిన నేపథ్యంలో చివరికి గ్రామానికి చెందిన నల్ల (గూడ) సంతోష్ అత్యధికంగా రూ. 52,000/- (ఏభై రెండు వేల రూపాయలు) పలికి గణనాథుని దివ్య లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. లడ్డూ వేలం పాట సాగుతున్నంత సేపు భక్తుల జయజయధ్వానాలు, ఆధ్యాత్మిక నినాదాలతో ఆ ప్రాంతమంతా అత్యంత ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి సభ్యులతో పాటు మున్నూరు కాపు సంఘం పెద్దలు గంద్రత్ రమేష్, కిష్టయ్య, సంతోష్, నీలం రాకేష్, నగేష్, లస్మన్న, నరేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నవరాత్రుల ప్రారంభం నుండి నిమజ్జనం వరకు ఉత్సవాలను అత్యంత విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన గ్రామస్థులకు, భక్తులకు మరియు యువకులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పోషణ మాసంపై అంగన్వాడీల అవగాహన



నేరడిగొండ, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):పోషణ మాసంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో ఆహారంలో వైవిధ్యం, ప్రోటీన్లు సమృద్ధిగా ఉండే పోషకాహారం తీసుకోవడంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమ వివరాలను 'పోషణ్ జన్ ఆందోళన్' పోర్టల్ డాష్‌బోర్డ్‌లో పొందుపరిచారు.ఈ కార్యక్రమానికి నేరడి గొండ సర్పంచ్ ఏలేటి నీలిమా రెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ పి. ఉమారాణి మాట్లాడుతూ... గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లల తల్లులకు ఆరోగ్యకరమైన ఆహారం, సరైన పోషకాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించడం లో అంగన్వాడీ టీచర్లు చొరవ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ టీచర్లు (ఏ డబ్ల్యు టి ఎస్ ), ఆయా కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ ఆదర్శనగర్‌లో మినీ ఖైరతాబాద్ గణేష్





మామడ సెప్టెంబర్ 24 ( ప్రజా జ్యోతి) నిర్మల్ ఆదర్శనగర్‌లో నిర్మల్ స్టూడెంట్స్ గణేష్ గ్రూప్ ఆధ్వర్యంలో మినీ ఖైరతాబాద్ గణేష్ విగ్రహాన్ని ఘనంగా నెలకొల్పారు.వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులు, యువత ప్రత్యేక ఆసక్తితో భారీ ఆకృతిలో గణనాథుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించుకున్నారు.

**నిమజ్జనానికి బయలుదేరిన మినీ ఖైరతాబాద్ నిర్మల్ గణేష్:** ప్రతిష్ఠించిన మినీ ఖైరతాబాద్ నిర్మల్ గణేష్ నిమజ్జనానికి బయలుదేరాడు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అనంతరం గణనాథుడిని ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన ఊరేగింపుగా తరలించారు.భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొన్నారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.మినీ ఖైరతాబాద్ నిర్మల్ స్టూడెంట్స్ గణేష్ గ్రూప్ ఆధ్వర్యంలో గణపతి వేలంపాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఇట్టి వేలం పాట కార్యక్రమంలో మల్లేపు రాజేందర్ , లక్ష్మి మారుతి ,అక్షయ కుటుంబ సభ్యులు అక్షరాల లక్ష రూపాయల ఎనిమిది వేల రూపాయలకు లడ్డును సొంతం చేసుకున్నారు. అనంతరం నిర్మల్ గణేష్ గ్రూప్ సభ్యులు లడ్డ వేలం పాడిన దక్కించుకున్న కుటుంబ సభ్యులకి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ఖానాపూర్ మండలంలో ఆగని మొరం దందా






రాత్రి ట్రాక్టర్లు టిప్పర్లతో యధా చేయగా అక్రమ రవాణా

అధికారులు చేతివాటంతో చోద్యం చూస్తున్న రంటున్న ప్రజలు

**ఖానాపూర్ సెప్టెంబర్ 23( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మండలంలో మొరం అక్రమ రవాణా అడ్డు అదుపు లేకుండా రాత్రి పగలు అని తేడా లేకుండా ట్రాక్టర్లలో టిప్పర్లలో రవాణా అవుతున్న అధికారులు చేతివాటంతో చోద్యం చూస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా పట్టా ల్యాండ్ అన్న నెపంతో పట్టాలంటే పక్కనే ఉన్న రిజర్వు ఫారెస్ట్ లావిని ఈనామ్ భూదాన్ భూముల్లో అక్రమంగా ప్రొక్లైన్లతో తవ్వి టాక్టర్లలో అధిక ధరలకు ట్రిప్పుకు 1200 చొప్పున రవాణా చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు 400కే ట్రాక్టర్ టిప్పు ఉన్న మొరం రవాణా 1200 కు ఎందుకు పెంచారని ప్రజలు ప్రశ్నిస్తే అక్రమ రవాణా దార్ల సమాధానం వింటే దిమ్మ తిరిగిపోతుంది కింది స్థాయి నుంచి అందరి అధికారులతో పాటు విలేకరులకు సైతం మామూలు చెల్లిస్తున్నామని బహాటంగా అనడంతో ప్రజలు అవాక్కవుతున్నారు కేవలం ఖానాపూర్ పట్టణ కేంద్రంలోనే కాకుండా మండలంలోని ప్రతి పల్లెల్లో సైతం ఈ దందా నడుస్తుందని తెలుస్తోంది రెవెన్యూ శాఖకు సంబంధించిన జిపిఓలకు ఈ అధికారాన్ని అంటగట్టిన వారి చేత అయినంత చేసి డ్యూటీలు ముగించుకొని ఇంటికి వెళ్ళిపోతు న్నారు ఈ క్రమంలో సాయంత్రం వీలును బట్టి ఆరు గంటల పైనుండి మధ్య రాత్రి 12 గంటల నుండి తెల్లవారుజామువరకు రవాణా జరుగుతున్నట్లు తెలిసింది ఈ మేరకు సంబంధిత రెవెన్యూ పోలీస్ అధికారులకు సమాచారం తెలిసిన పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇంత దర్జాగా అందరిని కట్టుకొని అక్రమదారులదైర్యం నానారకాల అనుమానాలకు దారితీస్తుంది ఒక మొరమే కాకుండా ఇసుకలో సైతం ఇదే తంతు కొనసాగుతుందని తెలుస్తోంది దీని వెనుకున్నది ఎవరు? అధికారుల, రాజకీయ అధికార, ప్రతిపక్ష, విపక్ష పార్టీల నాయకుల అర్థం కావటం లేదు ఏది ఏమైనా ఇంద్రమ్మ ఇళ్లతో పాటు ఇతరత వాటికి అవసరం ఉన్న లబ్ధిదారులు ఈ అధిక ధరలు చెల్లించలేక అధికారుల చుట్టూ లీడర్ల చుట్టూ తిరిగిన పరిస్థితి మారకపోవడంతో నానా ఇబ్బందులకు గురై వాళ్ళు అడిగినంత ధర చెల్లించి కొనుగోలు చేసుకుంటున్నామని ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతి నిధులు లతోపాటు అస్సలైన సంబంధం ఉన్న మైనింగ్ శాఖ అధికారులు పట్టించుకోని మొరం ఇసుక రవాణాతో కొనుగోలు దారులకు ఇబ్బందులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు

## తేజాపూర్ రోడ్డు సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ



**నేరడిగొండ, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):**మండలంలోని తేజాపూర్ గ్రామస్థులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న రోడ్డు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు సౌకర్యం సక్రమంగా లేక ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని కోరారు.గ్రామస్థుల సమస్యను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సానుకూలంగా విన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో తేజాపూర్ గ్రామస్థులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## బీసీ మహానీయుల పేర్లను కాలనీలకు పెట్టుకోవాలి

బీసీ సమాజం వారి త్యాగాలను స్మరించుకోవాలి

గుమ్ముల శ్రీనివాస్



**మంచిర్యాల, 23,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):**దేశంలో, రాష్ట్రంలో బీసీ సమాజ అభ్యున్నతికి, సామాజిక మార్పు కోసం తమ జీవితాలను అంకితం చేసిన బీసీ ఉద్యమకారులు, సంఘ సంస్కర్తలు, మహానీయుల చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ అన్నారు.బీసీ మహానీయుల సేవలు, త్యాగాలను గుర్తించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆయన పేర్కొన్నారు. వారి విగ్రహాల ఏర్పాటుతో పాటు, వారి జీవిత చరిత్రలను పాఠ్యాంశాల్లో చేర్చి భావితరాలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు.బీసీ సమాజం స్వయంగా తమ ప్రాంతాలు, కాలనీలకు బీసీ మహానీయుల పేర్లు పెట్టుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయా మహానీయుల పేర్లను కాలనీలకు పెట్టుకోవడం ద్వారా వారి సేవలు, త్యాగాలను నిరంతరం స్మరించుకున్న వారమవుతామని తెలిపారు. బీసీ సమాజం మేల్కొని మహానీయుల చరిత్రను ప్రజలకు తెలియజేయాలని కోరారు.మహాత్మా జ్యోతీబా పూలే, సావిత్రిబాయి పూలే, సాహూ మహారాజ్, బి.పి. మండల్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, పండుగ సాయన్న, కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్ తదితరులు సామాజిక చైతన్యం, సమానత్వం, హక్కుల కోసం చేసిన కృషిని ప్రజలకు తెలియజే యాల్సిన అవసరం ఉందన్నారు.వారి త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేటి సమాజంలో అనేక హక్కులు, స్వేచ్ఛలు అందుబాటులోకి వచ్చాయని గుమ్ముల శ్రీనివాస్ పేర్కొన్నారు. బీసీ మహానీయుల చరిత్రను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రిమ్స్ ఘటనకు ఎమ్మెల్యే పాయల శంకర్ నిర్లక్ష్యమే కారణం



మాజీ మంత్రి జోగు రామన్న

ప్రజల ప్రాణాల కంటే రాజ కీయ ప్రయోజనాలే ముఖ్య మా? మీడియా ముఖంగా ప్రశ్నించిన జోగు రామన్న

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రి లో చోటు చేసుకున్న ఘట నకు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ నిర్లక్ష్యమే కారణమని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్య క్షుడు జోగు రామన్న ఆరో పించారు. ఆదిలాబాద్ రి మ్స్ ఆస్పత్రిలో చోటుచేసు కున్న విషాద ఘటనపై మా జీ మంత్రి జోగు రామన్న తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. రిమ్స్‌లో మౌలి క వసతులు, భద్రతా ప్రమాణాలు, నిర్వాహణపై స్థానిక ప్రజాప్రతి నిధులు నిరంతరం దృష్టి సారించాల్సిన అవసరం ఉన్నప్పటికీ నిర్లక్ష్యం జరిగిందని ఆయన ఆరోపించా రు.బుధవారం ఏర్పాటు చే సిన విలేకరుల సమావేశంలో జోగు రామన్న మాట్లా డుతూ రిమ్స్ ఘటనపై యావత్ తెలంగాణ తీవ్ర దిగ్భ్రాంతికి గురవుతుంటే స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్ బాధిత కుటుంబాలకు అండగా నిలవాల్సిన సమయంలో ఇతర రాజకీయ కార్యక్రమాల్లో ఉండటం విచారకరమన్నారు. ప్రజల స మస్యలపై దృష్టి పెట్టాల్సిన ఎమ్మెల్యే కాంగ్రెస్ మంత్రులతో సమావేశాలు, కమిషన్ ప్రాజెక్టుల కార్యక్రమాలకే ప రిమితమవుతున్నారని విమర్శించారు.రిమ్స్‌లో మౌ లిక వసతులలోపాలు, నిర్వాహణ సమస్యలు, భద్ర తా ప్రమాణాలపై అధికారులను ప్రశ్నిస్తూ సమీక్ష సమా వేశాలు నిర్వహించాల్సిన బాధ్యత స్థానిక ఎంపీ, ఎ మ్మెల్యే పై ఉందన్నారు. రిమ్స్‌లో చిన్నారుల మృతిపై ప్రజల్లో తీవ్ర ఆవేదన నెలకొన్న నేపథ్యంలో ఎంపీ, ఎమ్మె ల్యే, స్థానిక ఇన్‌చార్జి మంత్రులు బాధ్యత వహించి ఆస్పత్రిలోని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జోగు రామన్న డిమాండ్ చేశారు.సోషల్ మీడియాలో మంత్రి పదవి కోసం కాంగ్రెస్ గూటికి ఎమ్మెల్యే పాయల శంకర్ అనే వస్తున్న రాజకీయ విమర్శలను ప్రస్తావిస్తూ నిర్లక్ష్యం ద్వారా వ్యక్తమౌతుందన్నారు. వాటిపై వివరణ ఇచ్చుకోవడం కంటే ప్రజల సమస్యల పై దృష్టి పెట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హ యాంలో రిమ్స్‌కు అవసర మైన మౌలిక సదుపాయాలు, నిర్వాహణ, భద్రతా చ ర్యలపై సమగ్ర దృష్టి పెట్టా ల్సిన అవసరం ఉందన్నా రు."కాంగ్రెస్ మంత్రుల భజ న చేయడం మానేసి ఆదిలా బాద్ ప్రజల కోసం పనిచే యాలి" అని ఎమ్మెల్యే పాయల శంకర్‌ను జోగు రామన్న హెచ్చరించారు. రిమ్స్ ఘటనలో మృతిచెందిన చిన్నారుల కుటుంబాలకు ప్ర భుత్వం తక్షణ సహాయం అందించాలని, బాధిత కు టుంబాలకు న్యాయం చేయ డంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కాంగ్రెస్ ప్రజల సంక్షేమ పథకాలతో పాటు వైద్యాన్ని కూడా దూరం చేసి పై సాచిక ఆనందం పొంది తుందన్నారు. ఈ కార్యక్ర మంలో కేమా శ్రీకాంత్, చం దాల రాజన్న, అష్రాఫ్, దాస రి రమేష్, బట్టు సతీష్, పండ్ల శీను, డీవీటీ రాజు, బుట్టి శివ, వాగ్మారె ప్రశాంత్, అల్ల కొండ అశోక్ తదితరులు పా ల్గొన్నారు.

# అదిలాబాద్ రిమ్స్ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి

## సూపర్ స్పెషాలిటీ ఆసు పత్రిలో కూడా చాలా సమస్యలు ఉన్నాయి

## చిన్నారుల మృతి ఘటన తీవ్రంగా కలిచి వేసింది ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23,( ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ రిమ్స్ అభివృ ద్ధికి ప్రభుత్వం తక్షణమే ని ధులు విడుదల చేయాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పా యల్ శంకర్ డిమాండ్ చే శారు. స్థానిక ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఆదిలాబాద్ జిల్లాకు మం జూరైన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి విషయంలో గత ప్రభుత్వ హయాంలోనే ప నులు ముందుకు వెళ్లాల్సి ఉన్నప్పటికీ, కనీసం అవసరమైన పూర్తి స్థాయి వైద్యులను కూడా నియమించని పరిస్థితి ఉందని, ఎక్కడ సూపర్ స్పెషాలిటీ స్థాయి వైద్యం, అవసరమైన పరికరాలు ఉండా ల్సిందో అక్కడ కూడా వైద్యుల కొరత తీవ్రంగా ఉందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు.రిమ్స్ ఆదిలా బాద్‌లో ప్రస్తు తం ఉన్న మౌలిక వసతులు, అదనంగా నిర్మించాల్సిన 150 పడకల ఆసుపత్రి, అవసరమైన మెడికల్ కేర్, ఇతర అభివృద్ధి పనులన్నింటినీ పూర్తి చేయడానికి సుమారు 150 కోట్లు అవసరమ వుతాయని, అధికారులతో చర్చించానని, ఈ వారంలోనే పూర్తి స్థాయి ఎస్టిమేట్లు సిద్ధం చేసి, అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను అని ఎమ్మెల్యే అన్నారు. ఆదిలాబాద్ రిమ్స్ పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసర మైన డాక్టర్లందరినీ వెంటనే నియమించాలని, సూపర్ స్పెషాలిటీ సేవలకు అనుసం ధానం కల్పించాలని, ఆసుపత్రిలో పరిశుభ్ర మైన, సురక్షితమైన వాతావ రణాన్ని ఏర్పాటు చేయాలనీ అన్నారు.ఇటీవల జరిగిన విషా



ద ఘటన నేపథ్యంలో ఇప్పటికే ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని, ప్రమాదానికి గురైన మిగతా చిన్నారులు, బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకు హైదరాబాద్ నుంచి ప్రత్యేక వైద్యుల బృందా న్ని వెంటనే ఆదిలాబాద్‌కు పంపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అవసరమైతే స్థానిక ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యు ల సేవలను కూడా సమన్వయం చేసుకుని బాధితులకు అత్యుత్తమ వైద్యం అందించాలని,ప్రైవేట్ ఆసుపత్రు ల్లో చికిత్స పొందే ఆర్థిక స్తోమత లేని పేద కుటుంబాల కు రిమ్స్ వంటి ప్రభుత్వ ఆ సుపత్రులే ప్రధాన ఆధారం, అందుకే రిమ్స్‌ను అన్ని విధాలుగా బలోపేతం చేయడం ప్రభుత్వ బాధ్యత అని,అదే విధంగా భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరా వృతం కాకుండా 24 గంటలు పనిచేసే ఎలక్ట్రికల్ మెయిం టెనెన్స్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, షార్ట్ సర్క్యూట్ వంటి



సమస్యలు ఏర్పడిన వెంటనే గుర్తించి నియంత్రించే వ్యవస్థ ఉండా లని, ఫైర్ సేఫ్టీ పరికరాలు, అగ్నిమాపక వ్యవస్థలు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ఘట నపై పూర్తి స్థాయి విచారణ జరిపి, నిర్లక్ష్యానికి కారణమైన అంశాల ను గుర్తించాలని, భ విష్యత్తులో తెలంగాణలోని ఏ ప్రభుత్వ ఆసు పత్రిలోనూ ఇలాంటి విషాదం పున రావృతం కాకుండా ప్రభుత్వం ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని,వెంటనే 150 కోట్లు మంజూ రు చేసి రిమ్స్ అభివృద్ధి పనులను పూర్తి చేయడంతో పాటు, అవసర మైన వైద్యులను నియమించి, బాధితులకు మెరుగైన వైద్యం అందిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.” కార్యక్రమంలో బి జెపి నాయకులు, హను మాన్లు. గంటా జీవన్ పోసాను కార్తీక్. నరేష్ ఆత్రం సాయి, సతీష్, యాదవ్, రాము, దత్తు,విలాస్ తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్ బాధితులకు బిఆర్ఎ స్ పార్టీ అండగా ఉంటుంది

## రిమ్స్ ఆసుపత్రిని సందర్శించిన బీఆర్ఎస్ మహిళా బృందంతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## బాధితులను పరామర్శించి, వైద్య సేవలపై ఆరా

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ రిమ్స్‌లో జరిగిన ఘటన బాధితులకు బి ఆర్ఎస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ స్పష్టం చేశారు.సోమవారం రాత్రి ఆదిలాబాద్ రిమ్స్ ఆసు పత్రిలోని పిల్లల వార్డులో జరిగిన అగ్ని ప్రమాద ఘట న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ మహిళ బృందాన్ని ఏ ర్పాటు చేసింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మహిళా బృందం మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ, తుల ఉమలు బుదవారం రిమ్స్ ఆసుపత్రిని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జా దవ్, మాజీ మంత్రి జోగు రామన్న, ఖానాపూర్ నియోజ కవర్గ ఇంచార్జి భూక్య జాన్సన్ నాయక్‌తో కలిసి రిమ్స్ ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న బాధితులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందుతు న్న వైద్య సేవలు, చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్న బీఆర్ఎస్ బృందం బాధితులకు మెరు గైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రమాద ఘటనకు సంబంధించి న పరిస్థితులను పరిశీలించి, బాధిత కుటుం బాలకు అండగా ఉంటామ ని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ “రిమ్స్‌లో జరిగిన అగ్ని ప్రమాద ఘటన తీవ్ర ఆవేదనకు గురిచేసింది. బాధితులకు టుంబాలకు బీఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుంది. బాధి తులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, వారికి




అవసరమైన సహాయ సహకారాలు అందేలా ప్రభు త్వం పై ఒత్తిడి తీసుకువస్తాం. ఆసుపత్రుల్లో భద్రతా ప్రమాణాల విషయంలో ఎ లాంటి నిర్లక్ష్యానికి తావివ్వ కూడదు” అని అన్నారు. బాధితుల ప్రాణాలను కాపాడటమే ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత కావాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసు కో వాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ చేయూత పెన్షన్ అందేలా వెరిఫికేషన్



రాయదారి, రాయదారి తండాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పెన్షన్ అందేలా అధికారులు వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా అర్హత కలిగిన లబ్ధిదారులను గుర్తించి, వారికి పెన్షన్ అందేలా దగ్గరుండి పరిశీలన నిర్వహించారు. ఈ వెరిఫికేషన్ కార్యక్రమానికి ఏపీ ఓ శివాజీ హాజరై ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బంక తిరుపతి, పంచాయతీ కార్యదర్శి అనసూయ, ఉపసర్పంచ్ రాథోడ్ గంగారాం గంగు, వార్డు సభ్యురాలు రాథోడ్ కమల శివాలాల్, తాండ్ర ముత్తవ్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## గణపతికి ఘనంగా 108 రకాల నైవేద్యాలు

**పొన్కల్ శ్రీ మున్నూరు కాపు యూత్ ఆధ్వర్యంలో**

**గణనాథుడికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు**

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు**



**మామడ సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి)** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పొన్కల్‌లో గణనాథుడికి భక్తిశ్రద్ధలతో 108 రకాల నైవేద్యాలు సమర్పించారు. ఉత్సవ నిర్వాహకులు, యువత మరియు భక్తులు కలిసి వివిధ రకాల వంటకాలను సిద్ధం చేసి విఘ్నేశ్వరుడికి సమర్పించారు. ప్రత్యేకంగా అలంకరించిన గణేష్ మండపం వద్ద పూజారుల ఆధ్వర్యంలో గణపతికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా 108 రకాల నైవేద్యాలను గణపతికి సమర్పించడం ద్వారా గ్రామంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని భక్తులు ప్రార్థించారు. గణనాథుడి కృపతో ప్రతి కుటుంబం సుఖశాంతులతో వర్ధిల్లాలని, యువతకు మంచి భవిష్యత్తు కలగాలని ప్రత్యేకంగా వేడుకున్నారు.నైవేద్యాల సమర్పణ కార్యక్రమానికి గ్రామంలోని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. అనంతరం గణపతి తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. 108 రకాల నైవేద్యాలను ఒకేసారి గణనాథుడికి సమర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, సంప్రదాయాలను కొనసాగించేందుకు యువత ముందుకు రావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. మండపం వద్ద భక్తులతో సందడి నెలకొంది. గణపతి నామస్మరణతో పొన్కల్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రిమ్స్‌లో పసికందుల మృతి





**సీఎంకు ఫుట్బాల్ ఆడే సమయం ఉంటుంది కానీ రిమ్స్ ను సందర్శించే సమయం లేదా....**

**ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి స్థాయి సిబ్బందిని నియమించాలి**

**ప్రభుత్వం ఆరోగ్య శ్రీ బకా యిలు తక్షణమే చెల్లించాలి**

**గిరిజన గ్రామాలకు రోడ్ల సౌ కర్యం కల్పించాలి**

**ప్రభుత్వం స్పందించకపోతే జిల్లాను ఘేరావ్ చేస్తాం**

**తెలంగాణ రక్షణ సేనా చీఫ్ కల్వకుంట్ల కవిత**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఆదిలాబాద్ రిమ్స్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఏసీ రేడియేటర్ పేలి ఐదు గురు చిన్నారులు మరణించారని, తెలంగాణ రక్షణ సేనా చీఫ్ కల్వకుంట్ల కవిత విమర్శించారు. అదిలాబాద్ సురక్ష చిల్డ్రన్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రిమ్స్ ఎన్ఎస్ సియు అగ్ని ప్రమాదవ ప్రమాద బాధిత శిశువుల తల్లిదండ్రులను బుధవారం కవిత పరామర్శించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకున్నామన్న ముఖ్యమంత్రి మీరు దత్తత తీసుకున్న జిల్లాలో ఐదు మంది పసి పిల్లలు చనిపోతే వచ్చి చూసేందుకు తీరిక లేదా అని ప్రశ్నించారు. ఫుట్ బాల్ ఆడేందుకు, విదేశాలు తిరిగేందుకు ముఖ్యమంత్రి కి సమయం ఉంటుంది కానీ మైనర్ ఆదివాసి పసిపిల్లలు చనిపోతే చూసే టైం కూడా లేదా అని నిలదీశారు. ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఒక నెల రోజుల కాలం ఇస్తున్నా మని, ఆ లోపు పెండింగ్ లో ఉన్న హెల్త్ బిల్లులు చెల్లించాలని, గ్రామీణ ప్రాంతాలకు రోడ్ల సౌకర్యం కల్పించాలని, కేంద్రం నుంచి ఎన్ని నిధులు వచ్చాయో లెక్కలు అన్ని బయటపెట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఆ లోపు ఆసుపత్రులకు నిధులు విడుదల కాకపోయినా, గ్రామీణ ప్రాంత రోడ్లు బాగు పడకపోయినా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను ఆదివాసి గిరిజనులతో ఘేరావ్ చేస్తా మని ఆమె హెచ్చరించారు. తాము అదిలాబాదుకు ఆషామాషీగా వచ్చి వెళ్లిపోయే టూరిస్టులము కాదని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సగం మంది స్టాఫ్, డాక్టర్లు, శానిటేషన్ సిబ్బంది లేరని, కనీసం చీపుర్లు, ఫినా యిల్, మందులు కొనుగోలు చేయడానికి కనీసం మెయిం టెనెన్స్ బడ్జెట్ కూడా లేద న్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ భకాయిలు రూ 500 కోట్లు ఉన్నాయటే పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది అనిఅన్నారు. రిమ్స్‌లో ఏసీ పేలి ఇంత ఘోరం జరిగింది కానీ ఆసుపత్రిలో దాదాపు 150 ఏసీలు ఉంటే వాటి బాగోగులు చూసుకోడానికి ఒక మెకానిక్ కూడా లేరని మండిపడ్డారు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని, ముఖ్యమంత్రిరిమ్స్ ను సందర్శించాలని ఆమెడి మాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో టిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు బోడ జనార్దన్, రాథోడ్ బాపూ రావు తదితరులు ఉన్నారు.

## ఆదిలాబాద్ రిమ్స్‌లో ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యం మూలంగానే నిరు పేద పసి పిల్లల మరణాలు

**ఈ మరణాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలి**

**రిమ్స్ హాస్పిటల్ లో మర ణించిన పిల్లల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి**

**తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్ రిమ్స్ ఆసుపత్రిని సందర్శిం చిన తుడుం దెబ్బ నేతలు**




**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23,(ప్రజా జ్యోతి)** ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం మూలంగానే రిమ్స్ ఆసుపత్రిలో ఏసి రేడీ యేటర్ పేలి పసిపిల్లలు మృతి చెందారని, ఈ పసి పిల్లలు మృతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలి అని ప్రభుత్వ ఆసుపత్రి మేంటె నెన్స్ చేయని ఆస్పత్రి అధికారులపైన వెంటనే చర్యలు తీసుకోవాలని తుడుం దెబ్బ నాయకులు డిమాండ్ చేశారు. రిమ్స్ పసి పిల్లల గదిలో ఏసీ రేడియేటర్ పేలి ఐదుగురు శిషువులు మృతి చెందిన ఘటన విధితమే. ఈ ఘటనను పరిశీలించడానికి తుడుం దెబ్బ నాయకులు బుధవారం రిమ్స్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గోడం గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వం మరియు అధికారుల నిర్లక్ష్యం కారణంగానే నిరు పేద పిల్లలు ప్రజలతో ప్రాణా లతో చెలగాటం ఆడటం స మంజసం కాదన్నారు. ఆది లాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి రిమ్స్ లో మొన్న రాత్రి జరిగి నటువంటి సంఘటన యా వత్ రాష్ట్రాన్ని కలిసివేసిందని,27 మంది పసిపిల్లల ఉన్న ఐసీయూలో ఒక్క ఏసీ పేలడం వాళ్ళ షార్ట్ సర్క్యూట్ తో పిల్లలకు ఊపిరాడకుండా మారి ఆరుగురు పిలల్లు ప్రాణాలు వదిలిన ఘటన చాలా బాధాకరం అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో షాట్ సర్క్యూట్.. జరగడానికి కా రణమైన అధికారులపైన చ ర్యలు తీసుకోవాలనితుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.నిర్లక్ష్యం వల్ల పసి పాపల ప్రాణాలు పోయిన కుటుంబాలకు ప్రభుత్వం ఒక్కొక్కరికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని, ప్రైవేట్ ఆసుపత్రిలోచికిత్స పొందుతున్న పిల్లల అందరి కి ఖర్చులు ప్రభుత్వమే భరించాలని,నిర్లక్ష్యానికి కార ణమైన అధికారుల పైన చర్యలు తీసుకోవాలని, లెని యెడల అదిలాబాద్ జిల్లా బంద్ చేస్తాం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గోడం గణేష్, దుర్గం రాజేశ్వర్ డిసిసిబి డైరెక్టర్,గద్దల శంకర్ బిఏస్పి సీనియర్ నాయకులు,ఆర్కాజేషారా వు తుడుం దెబ్బ రాష్ట్ర కా ర్యదర్శి,గోడం రేణుక ఆది వాసి మహిళా సంఘం రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉయి క ఇంద్ర ఆదివాసి మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి,గేడం విష్ణు జిల్లా ప్రధాన కార్యదర్శి, సోయం లలిత ఆదివాసి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు, మెస్రం కేశవ్ అదిలాబాద్ రూరల్ మండలాధ్యక్షుడు వెడ్మ ము కుందరావు మావలమండల అధ్యక్షులు, కుంరం గోవిం దరావు, వేట్టి పారుబాయి సోయం భీంరావు వెట్టి ఆనంద్ రావు, తదితరులు పా ల్గొన్నారు

## గణనాథుడికి 108 రకాల నైవేద్యాలు



**మామడ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)**మామడ మండలం లోని పోన్కల్ గ్రామంలో యువ గంగపుత్ర యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గణనాథుడికి 108 రకాల నైవేద్యాలను భక్తిశ్రద్ధలతో సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, గణేశుని ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో యువ గంగపుత్ర యూత్ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకున్నారు.

## రిమ్స్ ఘటనపై స్పందించిన ప్రభుత్వం

**రిమ్స్ అగ్ని ప్రమాద మృతుల కుటుంబాలకు**
**రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా**





GOVERNMENT OF TELANGANA
REVENUE (DA.CMRF) DEPARTMENT

U.O.Note No.49012/CMRF/2026 Dated:23.09.2026.

Sub: Revenue (CMRF) Department -Adilabad District-Unfortunate fire incident occurred at the Special Newborn Care Unit (SNCU) of RIMS, Adilabad, on 21.09.2026- five children lost their lives - ex-gratia of Rs.5,00,000/- each-Total Rs.25,00,000- Sanctioned - Regarding.

Ref: From the OSD to CM (VS), Note Dt.23.09.2026 along with the Letter from District Collector, Adilabad Letter No. CCO/D138/ADB/2026 Dt.23.09.2026.

&&&

The circumstances reported in the reference cited, Government hereby sanctioned Ex-gratia for an amount of Rs.25,00,000/- (Rupees Twenty-Five Lakhs Only) i.e., Rs.5,00,000/- each to the bereaved families of the five deceased children in favour of District Collector, Adilabad, for disbursement to the bereaved families Vide Cheque No.212769, Dt.23.09.2026 from Chief Minister's Relief Fund.

2. They are requested to take necessary action in the matter.

3. The receipt of the U.O.Note together with cheque shall be acknowledged.

LOKESH KUMAR.D.S.
SECRETARY TO GOVERNMENT

To
The PS to OSD to CM (VS)
(Original cheque No. 212769, Dt.23.09.2026 enclosed)
Copy to:
The District Collector, Adilabad.
SF/SC

//FORWARDED :: BY ORDER//

SECTION OFFICER

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23,(ప్రజా జ్యోతి)** రిమ్స్ ఘటనపై ప్రభుత్వం స్పందించింది. ప్రమాద బాధితులకు నష్టపరిహారం ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఆదేశించింది.ఆదిలాబాద్ రిమ్స్‌లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ పరిహారాన్ని అందించనున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిపై మంత్రి అధి కారులను అడిగి తెలుసు కున్నారని తెలిపారు. అవసరమైతే చిన్నారులను హైదరాబాద్‌లోని కార్పొరేట్, ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులకు తరలించి మెరుగైన వైద్య చికిత్స అందించాలని మంత్రి అధికారులను ఆదేశించినట్లు వెల్ల డించారు. అదేవిధంగా రిమ్స్‌లో 150 పడకల సామర్థ్యంతో మాతా శిశు ఆరోగ్య కేంద్రం (ఎంసీహెచ్) నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించనున్నట్లు మంత్రి ప్రకటించారని కలెక్టర్ తెలిపారు అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఎంసీ హెచ్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత వైద్యాధికారుల ను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు.

# రిమ్స్ ఘటన తెలంగాణ ప్రజలను కలిచివేసింది

**బాధిత కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి**
**మాజీ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23,(ప్రజాజ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలో చో టుచేసుకున్న ఘటన యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలను కలిచివేసిందని మాజీ ఎ మ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. ప్రజా సంక్షేమంతో పాటు వైద్యం, ఆరోగ్యం గాలను ప్రజలకు దూరం చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆమె విమర్శించారు. ప్రజారో గ్యంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఈ ఘటనతో బయటపడిందని పేర్కొన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలో ఘటన జరిగిన ప్రదేశాన్ని మాజీ మంత్రి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అ నిల్ జాదవ్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి, ఖానా పూర్ నియోజక వర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్, మాజీ జెడ్పీ చైర్మన్ ఉమాతో పాటు పలువురు ముఖ్య నాయకులతో కలిసి సత్యవతి రాథోడ్ సందర్శిం చారు. ఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన నాయకులు అక్కడి పరిస్థితులను చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతి చెందిన శిశువుల కుటుంబాలకు బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తరపున రూ.1 లక్ష ఎక్స్‌గ్రేషియా ప్రకటించి నట్లు తెలిపారు. బాధిత కు టుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.రిమ్స్ ఘటనలో మృతి చెందిన శిశువుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 లక్షల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో గాయపడిన ప్రతి కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ప్రస్తుతం ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొం దుతున్న శిశువుల వైద్య ఖర్చులను కూడా ప్రభుత్వ మే భరించాలని డిమాండ్ చేశారు. ఇకనైనా ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వహయాంలో పేద కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించేందుకు పట్టణాల్లో బస్తీ దవా ఖానాలను ఏర్పాటు చేయ డంతో పాటు జిల్లాకు ఒక న ర్సింగ్ కళాశాల ఏర్పాటు చేసిన ఘనత మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్‌కు దక్కుతుందని నాయకులు పేర్కొన్నారు. ఆదివాసీలు, మైనార్టీలు, బడుగు బలహీన వర్గాలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆసుపత్రు ల్లో 170 రకాల వైద్య పరీక్షలు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి, ఆసుపత్రు ల్లో ప్రతి పడకకు ఆక్సిజన్ సదుపాయం అందుబాటులో ఉండేలా చర్యలు తీసు కున్నామని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించడంతో పాటువైద్య రంగాన్ని కూడా నిర్లక్ష్యం చే స్తోందని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో కేమా శ్రీకాంత్, యూనిస్ అక్బానీ, రాజన్న ధమ్మపాల్, స్వరూ పరాణి, బుడగం మమత, కస్తాల ప్రేమల దివిటిరాజు, బట్టు సతీష్, ఆప్కం గంగయ్య, సేవ జగదీష్, దాసరి రమేష్, అడప తిరుపతి, బుట్టి శివ, ప్రశాంత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలి





**చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య**
**పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలోని ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ విభాగంలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలో ప్రభావితమైన చిన్నారులకు మెరుగైన వైద్యం అందేలా అన్ని చర్యలు తీసుకుంటు న్నామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. మంగ ళవారం రాత్రి పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రులను సందర్శించిన కలెక్టర్, అక్కడ చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. చిన్నారులకు అందుతున్న వైద్య సేవలు, అవసరమైన చికిత్స, మందులు, వైద్య ప ర్యవేక్షణ తదితర అంశాలపై వైద్యులను అడిగి తెలుసు కున్నారు.చిన్నారుల ఆరో గ్య పరిస్థితిని వైద్యులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు అవసరమైన అన్ని వైద్యసేవ లను అందించడంతో పాటు, మెరుగైన చికిత్స కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు చిన్నారుల ఆరోగ్య పరిస్థితి పై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన వైద్య చికిత్స అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. చికిత్సలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చే యాలని వైద్యాధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డా. సాధన, వైద్యులు, వైద్యా ధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు ఆయుర్వేదం ఎంతో దోహదం

## అదనపు కలెక్టర్ చంద్రయ్య ఐఏఎస్






**మంచిర్యాల, 23,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ఆయుర్వేద వైద్య విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య సూచించారు. జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన ఆయుర్వేద వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, ఆర్ఎంఓ డాక్టర్ శ్రీధర్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ఆయుర్వేద ఆసుపత్రుల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆయుర్వేద మందులతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, "ఆరోగ్యకరమైన భవిష్యత్తు ఆయుర్వేదంతో" అనే నినాదంతో జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జీవనశైలిలో వచ్చిన మార్పుల కారణంగా బీపీ, షుగర్, క్యాన్సర్, జీర్ణాశయ సంబంధిత వ్యాధులతో పాటు అనేక అసంక్రమణ వ్యాధులు పెరుగుతున్నాయని తెలిపారు. ఇటువంటి వ్యాధుల నివారణ, నియంత్రణలో ఆయుర్వేద విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. మన చుట్టుపక్కల సహజంగా లభించే ఔషధ మొక్కలు, పదార్థాలతో ఆయుర్వేద వైద్య విధానాన్ని మన ఋషులు అందించారని వివరించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పౌష్టికాహారం తీసుకోవడం, క్రమబద్ధమైన జీవన విధానాన్ని పాటించడం, ప్రతిరోజూ వ్యాయామం, యోగా, ధ్యానం చేయడం, మంచి అలవాట్లను అలవర్చుకోవడం ఎంతో అవసరమని సూచించారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అధికారులు మాట్లాడుతూ అల్లోపతి వైద్యంతో పాటు అవసరమైన సందర్భాల్లో ఆయుర్వేద వైద్య సేవలను కూడా ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలోని 12 ఆయుర్వేద ఆసుపత్రుల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆయుర్వేద వైద్య విధానం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు, వృద్ధులు, చిన్నారులు ప్రయోజనం పొందవచ్చని పేర్కొన్నారు. అయితే ఆయుర్వేద మందులను వైద్యుల సలహా మేరకే వినియోగించాలని సూచించారు. మన పెద్దలు అందించిన ఆయుర్వేద వైద్య విధానాన్ని పరిరక్షించడంతో పాటు, ప్రజల్లో దీనిపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయుర్వేద వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, సబ్‌యూనిట్ అధికారి శ్రీనివాస్, జిల్లా ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ నీరజ, జిల్లా ప్రోగ్రాం అధికారి రవీందర్ రాథోడ్, వైద్యులు డాక్టర్ సంజయ్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ శృతి, వైద్య సిబ్బంది, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా సదరం క్యాంపులో సికిల్ సెల్ ఎనీమియా పరీక్షల కోసం వచ్చిన వారికి, వారి తల్లిదండ్రులకు ఆయుర్వేద వైద్య విధానం, దాని ప్రయోజనాలపై అవగాహన కల్పించారు

# అనుమతులు లేకుండా ఫంక్షన్ హాల్ నిర్వహణపై సర్పంచ్‌కు ఫిర్యాదు

**లేఅవుట్, డీటీసీపీ అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారంటూ ఆరోపణలు**

**గతంలో రెండుసార్లు నోటీసులు ఇచ్చినా చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్న**

**విద్యుత్ కనెక్షన్ మంజూరుపైనా సమగ్ర విచారణ జరపాలని డిమాండ్**



**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రహ్లాద్ ముండే ఫంక్షన్ హాల్ నిర్వహణపై మండల కేంద్రానికి చెందిన మండోకర్ అనిల్ గ్రామపంచాయతీ సర్పంచ్ సతీష్‌కు ప్రత్యేకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫంక్షన్ హాల్‌కు అవసరమైన అనుమతులు, లేఅవుట్, డీటీసీపీ అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారంటూ ఆరోపిస్తూ సర్పంచ్ సతీష్‌కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే గ్రామపంచాయతీ కార్యదర్శి శివకుమార్ దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లినట్లు తెలిపారు.

**సర్పంచ్‌కు ప్రత్యేకంగా ఫిర్యాదు**

ప్రహ్లాద్ ముండే ఫంక్షన్ హాల్ నిర్మాణం, నిర్వహణకు సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని మండోకర్ అనిల్ సర్పంచ్ సతీష్‌ను కోరినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో ఎలాంటి నిర్మాణం లేదా వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించినా నిబంధనల ప్రకారం అవసరమైన అనుమతులు ఉండాల్సిన అవసరం ఉందని, అయితే సదరు ఫంక్షన్ హాల్ విషయంలో లేఅవుట్, డీటీసీపీ తదితర అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశాన్ని అధికారులు స్పష్టం చేయాలని కోరారు.

**గతంలో రెండుసార్లు నోటీసులు?**

సదరు ఫంక్షన్ హాల్ విషయంలో గతంలోనే గ్రామపంచాయతీ అధికారులు రెండుసార్లు నోటీసులు జారీ చేసినట్లు అనిల్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం లేదా నిర్వహణ ఉన్నట్లు గుర్తించి నోటీసులు ఇచ్చినట్లయితే, ఆ తర్వాత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారనే విషయం స్పష్టం చేయాలని కోరారు. నోటీసులు జారీ చేసినా ఫంక్షన్ హాల్ కార్యకలాపాలు కొనసాగుతున్నట్లయితే, గ్రామపంచాయతీ అధికారులు ఎందుకు తదుపరి చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

**అనుమతులు లేకపోతే విద్యుత్ మీటర్ ఎలా?**

ఫంక్షన్ హాల్‌కు అవసరమైన అనుమతులు లేవని తాము ఆరోపిస్తున్న నేపథ్యంలో విద్యుత్ కనెక్షన్ మంజూరైన విధానంపైనా సమగ్ర విచారణ జరపాలని అనిల్ కోరారు. విద్యుత్ మీటర్ మంజూరు సమయంలో ఏ పత్రాలు సమర్పించారు? సంబంధిత శాఖల అనుమతులు పరిశీలించారా? స్థానిక సంస్థ అనుమతులు ఉన్నాయా? అనే అంశాలను అధికారులు పరిశీలించాలని కోరారు. కేవలం విద్యుత్ కనెక్షన్ ఉండటం వల్ల భవన నిర్మాణానికి లేదా ఫంక్షన్ హాల్ నిర్వహణకు అన్ని అనుమతులు ఉన్నట్లుగా భావించరాదని, ప్రతి శాఖ పరిధిలోని నిబంధనలను అధికారులు పరిశీలించాలని పేర్కొన్నారు.

**నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చర్యలు తీసుకోవాలి**

ప్రహ్లాద్ ముండే ఫంక్షన్ హాల్ నిర్మాణం, నిర్వహణకు సంబంధించి గ్రామపంచాయతీ రికార్డులు, లేఅవుట్ అనుమతులు, డీటీసీపీకి సంబంధించిన పత్రాలు, నిర్మాణ అనుమతులు తదితర అంశాలను అధికారులు పరిశీలించాలని అనిల్ కోరారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం లేదా నిర్వహణ జరుగుతున్నట్లు అధికారుల విచారణలో తేలితే సంబంధిత బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ప్రజలకు సమాధానం చెప్పాలి**

గతంలో రెండుసార్లు నోటీసులు ఇచ్చినట్లు చెబుతున్నప్పటికీ ఇప్పటివరకు ఫంక్షన్ హాల్‌పై తీసుకున్న చర్యలేమిటో గ్రామపంచాయతీ అధికారులు ప్రజలకు తెలియజేయాలని అనిల్ కోరారు. నోటీసుల అనంతరం సమస్య పరిష్కరించబడిందా? అనుమతులు పొందారా? లేకపోతే తదుపరి చర్యలు ఎందుకు తీసుకోలేదు? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారి పక్కన నిర్వహణపై కూడా పరిశీలన చేయాలి జాతీయ రహదారి పక్కనే ఫంక్షన్ హాల్ నిర్వహిస్తున్నందున రహదారి భద్రత, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు, పార్కింగ్, ప్రజల భద్రత తదితర అంశాలను కూడా సంబంధిత అధికారులు పరిశీలించాలని అనిల్ కోరారు. ఫంక్షన్ హాల్‌కు వచ్చే వాహనాల కారణంగా జాతీయ రహదారిపై ఎలాంటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయో కూడా అధికారులు పరిశీలించాలని పేర్కొన్నారు.

**ఫంక్షన్ హాల్‌ను ఎప్పుడు తొలగిస్తారు?**

అనుమతులు లేవని అధికారులు నిర్ధారిస్తే, గతంలో ఇచ్చిన నోటీసుల ఆధారంగా తదుపరి చర్యలు ఎప్పుడు చేపడతారో స్పష్టం చేయాలని అనిల్ ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం ఉన్నట్లయితే దానిని తొలగించే చర్యలు ఎప్పుడు చేపడతారో గ్రామపంచాయతీ అధికారులు వెల్లడించాలని కోరారు. నోటీసులు ఇచ్చి కాలం గడుస్తున్నా చర్యలు లేకపోవడంతో ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఈ వ్యవహారంపై గ్రామపంచాయతీ సర్పంచ్ సతీష్ ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని అనిల్ కోరారు. అవసరమైతే డీటీసీపీ, విద్యుత్, రెవెన్యూ తదితర సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఫంక్షన్ హాల్‌కు సంబంధించిన అనుమతులు, విద్యుత్ కనెక్షన్ మంజూరు విధానం, గతంలో జారీ చేసిన నోటీసులపై అధికారిక రికార్డులు మరియు ఫంక్షన్ హాల్ నిర్వాహకుల వివరణ వెలువడిన తర్వాతే పూర్తి వాస్తవాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది.

## పౌష్టికాహారంతో పాటు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

ఐసిడిఎస్ సూపర్వైజర్ వాణి



జన్నారం,సెప్టెంబర్23 (ప్రజాజ్యోతి) జన్నారం మండలంలోని లోత్‌ఒర్రె అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా గర్భిణీకి ఐసీడీఎస్ సూపర్ వైజర్ పి.వాణి శ్రీమంతం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారంతో పాటు తగు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని, ఆహారంతో పాటు అదనపు విశ్రాంతి తీసుకోవాలని అలా తీసుకుంటేనే తల్లికి, బిడ్డకు శ్రేయస్కరమని అన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారంతో పాటు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, చేతులను పరిశుభ్రంగా కడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కుమారస్వామి, అంగన్వాడీ టీచర్లు కవిత, కమల, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## కవ్వాల్ టైగర్ జోన్ రద్దు చేయాలి

గణనాధుల సాక్షిగా సంతకాల సేకరణ



జన్నారం,సెప్టెంబర్23(ప్రజాజ్యోతి) జన్నారం డివిజన్ పరిధిలోని కవ్వాల్ టైగర్ జోన్ రద్దు చేయాలి-ఏకో సెన్సిటివ్ జోన్ ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బాలగంగాధర్ తిలక్ స్ఫూర్తితో సామాజిక పోరాట సమితి కన్వీనర్ శ్రీరాముల భూమా చారి బుధవారం రోజున మండల కేంద్రంలోని గణేశుడి మండపాల వద్దకు వెళ్లి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్వాల్ టైగర్ జోన్ నిబంధన వలన జన్నారం మండల అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని దీనివలన మండల వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏకో సెన్సిటివ్ జోన్ పేరుతో ఇసుక తీసుకురాకుండా చేయడంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం, సొంత ఇంటి నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయాయని అన్నారు. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో జన్నారం మండలం అంధకారంలోకి వెళ్ళిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ టైగర్ జోన్ రద్దు చేసేలా అసెంబ్లీలో తీర్మానం చేయడానికి కృషి చేయాలని కోరారు.కవ్వాల్ టైగర్ జోన్ రద్దుచేసి ఏకో సెన్సిటివ్ జోన్ ఎత్తివేసే వరకు రిలే నిరాహార దీక్ష ఆపేదే లేదని ,నేటికి 32 రోజులు పూర్తయిందని 41 రోజుల తర్వాత అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని అన్నారు

# పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు

మంచిర్యాల, 23,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి): పర్యావరణ పరిరక్షణపై తమకున్న బాధ్యతను చాటుతూ సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు సమాజానికి ఆదర్శంగా నిలిచారు. ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని కోరెముల సుప్రభాత్ టౌన్‌షిప్‌లో గణేష్ నవరాత్రుల సందర్భంగా బుధవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పర్యావరణానికి హాని కలిగించే సింగిల్ యూజ్ ప్లాస్టిక్, పేపర్ గ్లాసులు, ప్లాస్టిక్ ప్లేట్లను వినియోగించకుండా, తమ ఇళ్ల నుంచే స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులు తీసుకువచ్చారు. వాటితో అన్నదానం, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. పండుగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను పర్యావరణహితంగా నిర్వహించాల్సిన అవసరాన్ని తమ ఆచరణ ద్వారా చాటిచెప్పారు.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు. పునర్వినియోగించుకునే స్టీల్ పాత్రలను ఉపయోగించడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని కొంతవరకు అరికట్టవచ్చన్నారు. "మార్పు మన నుంచే ప్రారంభం కావాలి" అనే



సందేశంతో రిటైర్డ్ ఉద్యోగులు స్వయంగా స్టీల్ ప్లేట్లు, గ్లాసులు తీసుకురావడం అభినందనీయమని కార్యక్రమానికి హాజరైన పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, ఆయన సతీమణి పరిమళ, ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య, కంచె బీరయ్య, కొట్టే మల్లయ్య, ప్రకాష్‌రావు, ప్రభాకర్, ఎస్. లక్ష్మీనారాయణ, రాజా నర్సు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

మంచిర్యాల, 23,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డు సమీపంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సుల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి ఈ నెల 24, 25 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పత్తి సునీత తెలిపారు.ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థినులు బీఎస్సీ (ఎంపీసీఎస్), బీఎస్సీ (ఎంఎస్‌డీఎస్), బీఎస్సీ (బీజెడ్‌సీ), బీఎస్సీ (ఎంజెడ్‌సీ), బీకాం (బీఏ), బీకాం (సీఏ), బీఏ (హెచ్‌ఈపీ) కోర్సుల్లో మిగిలి ఉన్న సీట్లకు నేరుగా కళాశాలలో అడ్మిషన్ పొందవచ్చని అన్నారు.అడ్మిషన్ కోసం పదో తరగతి మెమో, ఇంటర్మీడియట్ మెమో, 2026 జనవరి తర్వాత పొందిన ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఐదు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్ జిరాక్స్, ఇంటర్మీడియట్ టీసీ ధ్రువీకరణ పత్రం తీసుకురావాలని సూచించారు.ఆసక్తి ఉన్న విద్యార్థినులు ఈ నెల



24, 25 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నేరుగా కళాశాలకు హాజరై స్పాట్ అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్, తెలంగాణ (దోస్త్) వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

# శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటి విడుదల

## నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఈఈ పి. రవీంద్రచారీ

మంచిర్యాల, 23,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):గణేష్ నిమజ్జనోత్సవాల నేపథ్యంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి దిగువకు నీటిని విడుదల చేయనున్నందున ప్రాజెక్టు దిగువన గల గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉందని రామగుండం విభాగం నంబర్--7 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. రవీంద్రచారీ తెలిపారు.ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నదీ పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ముఖ్యంగా రైతులు, మత్స్యకారులు, గొర్రెల కాపరులు, పల్లెకారులు, నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.శ్రీ గణేష్ నిమజ్జనానికి వచ్చే భక్తులు నది ఒడ్డుకు లేదా నీటి ప్రవాహ ప్రాంతాల్లోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.గణేష్ నిమజ్జన కార్యక్రమాలను సంబంధిత అధికారులు సూచించిన నిర్దేశిత ప్రదేశాల్లోనే నిర్వహించాలని, భద్రతా చర్యలు మరియు



అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించాలని ఈఈ పి. రవీంద్రచారీ విజ్ఞప్తి చేశారు.

# ఉల్లిగడ్డ ధరలు పెరిగి సామాన్యునికి చుక్కలు చూపిస్తున్న ఉల్లిగడ్డ ధర ఘాటు పై "ప్రజా జ్యోతి"లో ప్రత్యేక కథనం

**సామాన్యుడికి 'ఘాటు' చూపిస్తున్న ఉల్లిగడ్డ!**
**25 కిలోల బస్తా రూ.600.. కిలో రూ.24.. ధర పెరుగుదలతో వినియోగదారుడి బెంబేలెత్తింపు**

**మంచిర్యాల,23, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):**"ఏం కొనేటట్టు లేదు... ఏం తినేటట్టు లేదు..." అన్న పరిస్థితి సామాన్యుడికి ఎదురవుతోంది నిత్యావసర సరుకుల ధరలు ఇప్పటికే కుటుంబ బడ్జెట్‌ను అతలాకుతలం చేస్తుండగా, తాజాగా వంటింట్లో అత్యంత కీలకమైన ఉల్లిగడ్డ ధర కూడా ఘాటు చూపిస్తోంది. ఒకప్పుడు కిలోల చొప్పున పెద్దగా ఆలోచించకుండా కొనుగోలు చేసిన ఉల్లి ఇప్పుడు ధర చూసి కొనాలా? వద్దా? అని ఆలోచించాల్సిన పరిస్థితిని తీసుకొచ్చింది మంచిర్యాల పట్టణంలో ప్రస్తుతం చిన్నాచితక కూరగాయల వ్యాపారుల నుంచి పెద్ద వ్యాపారుల వరకు 25 కిలోల బస్తాలుగా ఉల్లిగడ్డలను విక్రయిస్తున్నారు. మొన్నటి వరకు 25 కిలోల తెల్ల ఉల్లిగడ్డల బస్తా రూ.150 నుంచి రూ.230 వరకు పలికిందని వ్యాపారులు చెబుతుండగా, ప్రస్తుతం అదే బస్తా ధర సుమారు రూ.600కు చేరిందని అంటున్నారు. అంటే కిలో ధర సుమారు రూ.24కు చేరినట్లే. 100 కిలోల ధర రూ.2,400 వరకు చేరడం తో ఉల్లి కొనుగోలుదారులకు ధరలు చుక్కలు చూపిస్తున్నాయి.

**భోజనంలో ఉల్లికి ప్రత్యేక స్థానం.....**

ఉల్లిగడ్డ అనేది కేవలం ఒక కూరగాయ మాత్రమే కాదు. భారతీయ వంటకాలలో దాదాపు ప్రతి కుటుంబానికీ నిత్యావసర పదార్థంగా మారిపోయింది. పప్పులు, కూరలు, పచ్చళ్లు, స్నాక్స్ మొదలుకుని హోటళ్లలో తయారయ్యే అనేక వంటకాల్లో ఉల్లిని విస్తృతంగా ఉపయోగిస్తారు. పెళ్లిళ్లు, పుట్టినరోజులు, శుభకార్యాలు, విందులు, హోటళ్లు, క్యాటరింగ్ కార్యక్రమాల్లోనూ ఉల్లిగడ్డ వినియోగం తప్పనిసరి.ధర పెరగడంతో ఇంటి వంట ఖర్చుతో పాటు హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, క్యాటరింగ్ నిర్వాహకులపై కూడా అదనపు భారం పడుతోంది. ఈ ప్రభావం చివరకు భోజనం, టిఫిన్ ధరలపై పడే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి.

**తగ్గిన రాకలే కారణమా..?**

ఉల్లి ధరల పెరుగుదలకు ప్రధానంగా మార్కెట్లకు వస్తున్న సరఫరా తగ్గడమే కారణమని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ మార్కెట్లకు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు ప్రాంతాల నుంచి పెద్ద మొత్తంలో ఉల్లి వస్తుంది. ప్రస్తుతం ఈ ప్రాంతాల నుంచి సాధారణ స్థాయిలో రాకలు లేకపోవడం ధరలపై ప్రభావం చూపుతోందని అధికారులు, వ్యాపార వర్గాల సమాచారం. హైదరాబాద్ మలక్‌పేట మార్కెట్‌కు సాధారణంగా రోజుకు సుమారు 6,800 టన్నుల అవసరం ఉండగా, ఇటీవల రోజువారీ రాకల్లో సుమారు 1,200 టన్నుల లోటు నమోదైనట్లు నివేదికలు పేర్కొన్నాయి.కర్నూలులో ఉల్లి ఉత్పత్తి తగ్గడం, మహారాష్ట్రలో వాతావరణ పరిస్థితుల ప్రభావంతో పంట దెబ్బతినడం, కర్ణాటక నుంచి రాకలు తగ్గడం వంటి అంశాలు తెలంగాణ మార్కెట్లపై ప్రభావం చూపుతున్నాయని మార్కెట్ అధికారులు అంటున్నారు.

**దేశవ్యాప్తంగా ప్రధాన ఉల్లి కేంద్రాల్లోనూ ప్రభావం**

భారతదేశంలో మహారాష్ట్ర ఉల్లి ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉంది. 2024--25 మూడో ముందస్తు అంచనాల ప్రకారం దేశవ్యాప్తంగా సుమారు 3.08 కోట్ల టన్నుల ఉల్లి ఉత్పత్తిలో మహారాష్ట్ర వాటా 44 శాతం, మధ్యప్రదేశ్ 14 శాతం, కర్ణాటక 8 శాతం, గుజరాత్ 8 శాతం, రాజస్థాన్ 5 శాతంగా నమోదైంది. ఆంధ్రప్రదేశ్ సుమారు 2 శాతం వాటాతో ప్రధాన ఉల్లి ఉత్పత్తి రాష్ట్రాల జాబితాలో ఉంది. దేశంలోని ప్రధాన ఉల్లి ఉత్పత్తి రాష్ట్రాల్లో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, గుజరాత్, రాజస్థాన్, బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తదితర రాష్ట్రాలు ఉన్నాయి. మహారాష్ట్ర నుంచి కర్నూలు వరకు... రాకలపై ఆధారపడిన తెలంగాణ తెలంగాణలో ఉల్లి వినియోగానికి స్థానిక ఉత్పత్తితో పాటు పొరుగు రాష్ట్రాల సరఫరా కీలకంగా ఉంటుంది. ముఖ్యంగా మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు ప్రాంతాల నుంచి వచ్చే ఉల్లి రాకలు తగ్గితే దాని ప్రభావం తెలంగాణలోని హోల్‌సేల్, రిటైల్ మార్కెట్లపై వెంటనే పడుతుంది.ఆంధ్రప్రదేశ్‌లోనూ ఉల్లి ధరలు గత కొన్ని నెలల్లో గణనీయంగా పెరిగినట్లు మార్కెట్ నివేదికలు చెబుతున్నాయి. పంట రాకలు ఆలస్యం కావడం, వాతావరణ పరిస్థితులు, కర్నూలు ప్రాంతం నుంచి తగ్గిన సరఫరా వంటి కారణాలను వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి.

**రైతుకు లాభమా? వినియోగదారుడికి భారమా..?**

ఉల్లి ధర పెరగడంతో రైతుకు కొంత మెరుగైన ధర లభిస్తున్నప్పటికీ, అదే సమయంలో వినియోగదారుడిపై మాత్రం అదనపు భారం పడుతోంది. తాజా మార్కెట్ నివేదికల్లో కొన్ని ప్రాంతాల్లో రైతులకు గతంతో పోలిస్తే 30--40 శాతం వరకు మెరుగైన ధరలు లభిస్తున్నట్లు పేర్కొన్నారు.అయితే రైతు పొలం నుంచి వినియోగదారుడి వంటింటి వరకు ఉల్లి చేరే క్రమంలో రవాణా, హమాలీ, మార్కెట్ కమిషన్, నిల్వ, గ్రేడింగ్, నష్టాలు, వ్యాపార మార్జిన్ వంటి అనేక అంశాలు తుది ధరపై ప్రభావం చూపుతాయి. అందువల్ల రైతుకు లభించే ధర, వినియోగదారుడు చెల్లించే ధర మధ్య తేడాపై కూడా అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.




**ధరలను నియంత్రించేది ఎవరు..?**

ఉల్లి ధరలు ఒక్కసారిగా పెరిగినప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వినియోగదారులు కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం బఫర్ స్టాక్‌లోని ఉల్లిని మార్కెట్‌లోకి విడుదల చేయడం, అవసరమైన ప్రాంతాలకు సరఫరా పెంచడం వంటి చర్యలు ధరల ఒత్తిడిని తగ్గించడానికి ఉపయోగపడతాయి. ఇటీవల బఫర్ స్టాక్ ఉల్లిని నియంత్రిత ధరకు మార్కెట్‌లోకి విడుదల చేసిన చర్యలు కూడా నమోదయ్యాయి. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వాలు రైతుబజార్లు, ప్రభుత్వ విక్రయ కేంద్రాల ద్వారా తక్కువ ధరకు ఉల్లిని అందుబాటులోకి తీసుకురావడం, మార్కెట్లలో నిల్వలు, కృత్రిమ కొరత, అధిక మార్జిన్లపై పర్యవేక్షణ పెంచడం వంటి చర్యలు చేపట్టాలని వినియోగదారులు కోరుతున్నారు.

**సామాన్యుడికి అందుబాటులోకి రావాలి**

ధనికుడి వంటింటి నుంచి సామాన్యుడి గుడిసె వరకు ఉల్లిగడ్డకు సమానమైన డిమాండ్ ఉంది. అందుకే ఉల్లి ధర పెరుగుదల ప్రభావం ప్రతి వర్గంపైనా పడుతోంది. మంచిర్యాలలో 25 కిలోల బస్తా రూ.600కు చేరిందన్న స్థానిక వ్యాపారుల సమాచారం నేపథ్యంలో ధరలు మరింత పెరగకుండా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.రైతుకు గిట్టుబాటు ధర లభించేలా చూడటంతో పాటు వినియోగదారుడిపై అదనపు భారం పడకుండా సరఫరా వ్యవస్థను పటిష్ఠం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. ఆకాశాన్నంటుతున్న ఉల్లి ధరలను అదుపులోకి తెచ్చి సామాన్యుడి వంటింటికి మళ్లీ అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# సిద్ధి వినాయకుని లడ్డూను రూ.20,116కు దక్కించుకున్న అనూహ్య--అనురాగ్ దంపతులు

**మంచిర్యాల, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** నస్పూర్ టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలం పాటలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా, హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడియారం పల్లవి--శ్రీహరి దంపతుల కుమార్తె, అల్లుడు గడియారం అనూహ్య--అనురాగ్ దంపతులు రూ.20,116లకు లడ్డూను దక్కించుకున్నారు. వేలం పాటలో అత్యధిక మొత్తాన్ని వారు పాడి శ్రీ సిద్ధి వినాయకుని లడ్డూను సొంతం చేసుకున్నారు.ఈ సందర్భంగా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు అనూహ్య--అనురాగ్ దంపతులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ సిద్ధి వినాయకుని ఆశీస్సులు వారికి, వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ ఉత్సవ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు గుండేటి యోగేశ్వర్, కార్యదర్శి కస్తూరి నాగేశ్వర్, హౌసింగ్ సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్, ఉపాధ్యక్షుడు సైండ్ల మొండయ్య, నాయకులు పుప్పాల హనుమంతరావు, పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, బొడ్డు శ్రావణ్ కుమార్, భూముల రామ్మోహన్, సతీష్ కుమార్, తిరుపతిరెడ్డి, సునీత, టి.తిరుపతి, జె.రాంకుమార్, ప్రసాద్, ఉషన్న తదితరులు, టీఎన్జీవో కాలనీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో శ్రీ దత్తా గణేష్ మండలి నవరాత్రి ఉత్సవాలు

## 10వ రోజు ఘనంగా అన్నదాన కార్యక్రమం

**మంచిర్యాల, 23,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):**మంచిర్యాల పట్టణం లోని రాంనగర్ 43వ డివిజన్ శ్రీ భగవద్గీత అధ్యయనమండలి రోడ్డులో శ్రీ దత్తా గణేష్ మండలి ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం 10వ రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ప్రతిరోజూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ గణనాథునికి నైవేద్యాలు సమర్పిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం భక్తుల కోసం ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కీర్తిశేషులు లక్ష్మీనారాయణ సతీమణి తౌటం లక్ష్మి అన్నదాతగా వ్యవహరించి భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు.నవరాత్రి ఉత్సవాలతో మండపం వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గణనాథుని దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుండటంతో మండపం పరిసరాలు భక్తజన సందోహంతో కళకళలాడుతున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మండలి కమిటీ సభ్యులు ప్రతిరోజూ ప్రత్యేక



ఏర్పాట్లు చేస్తున్నారు. పూజా కార్యక్రమాలు, అన్నదానం, భక్తుల రాకపోకలకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ దత్తా గణేష్ మండలి కమిటీ సభ్యులు దూలం గురుప్రసాద్, తన్నీరు నారాయణ, తన్నీరు రమేష్, మంతిని సాయి చింటూ, తన్నీరు సురేష్, తన్నీరు స్వామి, తౌటం రాజా, లక్కీ తన్నీరు, విక్కీ తన్నీరు, తన్నీరు రాము, తన్నీరు శ్రీనివాస్, వడ్డేపల్లి రమేష్, తౌటం మల్లేష్, దామోదర్ కిరాణం, త న్నీరు తిరుపతి, కుమార్, అభి తదితరులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఎమ్మెల్యే, ఎంపీ వర్గ విభేదాలతో మంచిర్యాల అభివృద్ధి కుంటుపడింది

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి**

**మంచిర్యాల,23 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల ఎమ్మెల్యే, ఎంపీ ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఎన్నికల హామీలపై దృష్టి సారించకుండా పోటాపోటీగా ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి విమర్శించారు. ఈ అంశంపై బుధవారం ఆయన మంచిర్యాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.గత వారం రోజులుగా ఎమ్మెల్యే, ఎంపీ నిర్వహిస్తున్న పోటాపోటీ కార్యక్రమాలను చూసి మంచిర్యాల జిల్లా ప్రజలు నవ్వుకుంటున్నారని రఘునాథ్ వెరబెల్లి అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్‌లో దళితులకు ఇచ్చిన హామీల్లో ఎన్ని హామీలు అమలు చేశారో ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దళితులతో బల నిరూపణ సభలను నిర్వహిస్తూ, ఒకరి కంటే మరొకరు పెద్ద సభలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే, ఎంపీ సవాళ్లు విసురుకోవడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు మంచిర్యాల జిల్లాలోని ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలను పక్కనపెట్టి రాజకీయ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు.



మంచిర్యాలలో గంజాయి బ్యాచ్‌ను పెంచి పోషించారని తానే ఆరోపించిన ఎమ్మెల్యే, ఇప్పుడు అదే గంజాయి బ్యాచ్‌ను లేకుండా చేస్తామని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని రఘునాథ్ వెరబెల్లి వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, ఎంపీ రాజకీయ కార్యక్రమాలు, పరస్పర విమర్శలకు స్వస్తి పలికి మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పట్టి వెంకట కృష్ణ, కమలాకర్ రావు, బియ్యాల సతీష్ రావు, అమిరిశెట్టి రాజ్ కుమార్, నాంపల్లి శ్రీనివాస్, పల్లి రాకేష్, జయరామ రావు, ఆడె ప్రేమ్ సింగ్, గాజుల ప్రభాకర్, ముల్కాల కుమార్, కొండ వెంకటేష్, రెడ్డిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు సింగరేణి అధిక ప్రాధాన్యత

**ఎస్ఆర్పీ ఓసీపీ ప్రాంగణంలో 500 మామిడి మొక్కలు నాటిన జీఎం మునిగంటి శ్రీనివాస్**



**మంచిర్యాల, 23,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):**పర్యావరణ పరిరక్షణ కు సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. ఏరియా వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సుమారు 2 లక్షల మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా బుధవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పీ ఓసీపీ ప్రాజెక్టు ఆఫీసర్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. శ్రీరాంపూర్ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు ఆఫీసర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జీఎం మునిగంటి శ్రీనివాస్ మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒక హెక్టార్ విస్తీర్ణంలో ఐదు రకాలైన 500 మామిడి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, కాలుష్య నియంత్రణతో పాటు కోతులు, ఇతర మూగజీవాలకు ఆహారం లభించేలా పండ్ల మొక్కలను పెద్దఎత్తున నాటుతున్నట్లు తెలిపారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు సింగరేణి సంస్థ నిరంతరం చర్యలు చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్పీ ఓసీపీ ప్రాజెక్టు ఆఫీసర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, మేనేజర్-1 శ్రీనివాస్, ప్రాజెక్టు ఇంజనీర్ నాగరాజు, ఐకే ఓసీపీ ప్రాజెక్టు ఆఫీసర్ ఏవీ రెడ్డి, గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రెటరీ బాజీ సైదా, సీఎంఓఏఐ శ్రీరాంపూర్ బ్రాంచి అధ్యక్షులు లక్కాకుల మహేష్, డీజీఎం (ఫారెస్ట్) హరినారాయణ, సివిల్ హెచ్ఓడీ రవికుమార్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**్రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తుల శాఖ కమిషనర్ సురేంద్రమోహన్**

**మంచిర్యాల, 23,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):**వానాకాలం 2026-27 ధాన్యం కొనుగోళ్ల సందర్భంగా ప్రతి కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తుల శాఖ కమిషనర్ సురేంద్రమోహన్ అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి వ్యవసాయ శాఖ సంచాలకులు గోపి, ఉన్నతాధికారులతో కలిసి బుధవారం అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు (రెవెన్యూ), జిల్లా వ్యవసాయ, మార్కెటింగ్, కో-ఆపరేటివ్, పౌరసరఫరాల శాఖ అధికారులు, నోడల్ శాస్త్రవేత్తలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రీ, ప్రభుత్వం గుర్తించిన సన్నరకం వరి ధాన్యం కొనుగోలు, బోనస్ చెల్లింపు, ధాన్యం కొనుగోళ్లకు చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక వ్యవసాయ పట్ట భద్రుడు లేదా డిప్లమా అభ్యర్థిని గుర్తించి, సన్నరకం వరి ధాన్యాలపై అవగాహన, శిక్షణ కల్పించి వాలంటీర్‌గా నియమించాలని సూచించారు. వారికి నెలవారీగా గౌరవభృతి చెల్లించి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించే ముందే తూకం యంత్రాలు, గన్నీ సంచులు, టార్పా లిన్లు, ఇతర మౌలిక సదుపాయాలను సిద్ధంగా ఉంచాలని సూచించా రు. తక్కువ ఎత్తులో ఉన్న ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకుండా ముందుగానే అనువైన ప్రదేశాలను గుర్తించాలని తెలిపారు. ధాన్యం సేకరణ, రవాణా, నిల్వ ప్రక్రియల్లో ఎక్కడా జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత మిల్లులకు తరలించేలా వాహనాలను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి అవసరమైన శిక్షణ, సూచనలు అందించాలని, రైతులకు ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం, కొనుగోలు విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని



ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు మాట్లాడుతూ, జిల్లాలో వానాకాలం 2026-27 ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చింతగూడెం గ్రామంలో ఘనంగా వినాయక నిమజ్జనం



**జన్నారం,సెప్టెంబర్23(ప్రజాజ్యోతి)** జన్నారం మండలం చింతగూడ గ్రామంలో బుధవారం వినాయక నిమజ్జనం గ్రామ సర్పంచ్ సుతారి సుమలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం వినాయకుని పూజలో పాల్గొన్న అనంతరం మాట్లాడుతూ యువకులు, మహిళలు నిమజ్జన సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా యువకులు, మహిళలకు పలు సూచనలు చేస్తూ మండపం వద్ద నుండి గోదావరి తీరం వరకు నిమజ్జనం లో పాల్గొన్నారు. యువకులు, మహిళలు ఈ సారి డి జే సౌండ్ లకు దూరంగా ఉండి భక్తి పాటలతో చూడ ముచ్చటగా నృత్యాలు చేస్తూ నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ అందరికి పలు సూచనలు చేయగా సర్పంచ్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ నిమజ్జన కార్యక్రమం లో చిన్న వయసు పిల్లల నుండి పెద్ద వయసు వరకు యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణనాథుడి సన్నిధిలో తొమ్మిది రోజులుగా హనుమాన్ నామస్మరణ



**జన్నారం,సెప్టెంబర్23(ప్రజాజ్యోతి)**జన్నారం మండల కేంద్రం లోని గణేష్ మండపాల వద్ద తొమ్మిది రోజులుగా హనుమాన్ చాలీసా పారాయణం భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. హనుమాన్ చాలీసా భక్త బృందం ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు ఈ పారాయణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని గణేష్ మండపాల వద్ద చాలీసా పారాయణం భక్త బృందము మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హనుమాన్ చాలీసాను పఠిస్తున్నారు.వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విఘ్నాలు తొలగాలని, మండల ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపట్టినట్లు భక్త బృందం సభ్యులు తెలిపారు. హనుమాన్ చాలీసా పారాయణంతో మండపాల పరిసరాలు భక్తిమయంగా మారాయి.

## ముఖ్యమంత్రి సహాయనిదినిధి చెక్కును లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఆర్టీఏ మెంబర్ లావుడ్య రమేష్



**రెబ్బెన:**కుమురంభీం జిల్లా రెబ్బెన మండలం తక్కలపల్లి గ్రామానికీ చెందిన ఆకుతోట వైష్ణవి కి 17,000=00 ముఖ్య మంత్రి సహాయనిది చెక్కును కుమురంభీం జిల్లా ఆర్టీఏ మెంబర్ లావుడ్య రమేష్ అందజేశారు.అనంతరం ఆర్టీఏ మెంబర్ రమేష్ మాట్లాడు తు ముఖ్య మంత్రి సహాయనిధి పేదలకు వరం అన్నారు. సిఎంఆర్ఎఫ్ చెక్కు రావడానికి సహకరించిన మాజీ డిసిసి అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు,మాజీ శాసన సభ్యులు అత్రం సక్కు దాదాకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్ర మంలో గాజుల సత్తన్న,టేకం హన్మంతు,ప్రసాద్ పాల్గొన్నారు

## కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం

**బాబాపూర్‌లో మండల కార్యవర్గ సభ్యుడికి ఘన సన్మానం**

**గ్రామస్థాయి నుంచే కాంగ్రెస్ పటిష్టత**

**పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు**



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాపర్తి మురళి అన్నారు. ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామంలో కొత్తగా ఎన్నికైన మండల కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యుడు కావాల్కర్ సుభాష్‌ను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాపర్తి మురళి సుభాష్‌కు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు మురళిని సన్మానించి పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషికి అభినందనలు తెలిపారు. గ్రామ గ్రామాన పార్టీని విస్తరించి, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా పనిచేస్తామని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్రవేణి రాజన్న, యూత్ నాయకుడు సత్రవేణి హరికృష్ణ, సీనియర్ నాయకులు వాసుదేవ్, గ్రామ పటేల్ శంకర్, సకారం పటేల్, తుకారం, మాతృలాల్, తిరుపతి, వెంకటేష్, కిషన్, నాందేవ్, వార్డు సభ్యులు రతన్, కొమరం సుధాకర్, లక్ష్మణ్, శ్యాంరావ్, అశోక్, సాయి, శ్రీను, రమేష్, సురేష్, రగులయ్య, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ వెరిఫికేషన్ ముమ్మరం


**1వ వార్డులో లబ్ధిదారుల వివరాల పరిశీలన**



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మున్సి పాలిటీ పరిధిలోని జనకాపూర్ 1వ వార్డులో పెన్షన్ లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. లబ్ధిదారుల వివరాలు, అర్హతలకు సంబంధించిన సమాచారాన్ని సిబ్బంది పరిశీలిస్తు న్నారు ఈ ప్రక్రియను వార్డు కౌన్సిలర్ జాడి వినోద్‌కుమార్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అవసరమైన వివరాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. వెరిఫికేషన్ సందర్భంగా లబ్ధిదారుల నుంచి అవసరమైన వివరాలు, పత్రాలను సేకరించి నమోదు చేస్తున్నారు. అర్హత కలిగిన వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించినట్లు కౌన్సిలర్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరడం కోసం వివరాల పరిశీలన కీలకమని పేర్కొన్నారు. వార్డులో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమంతో పాటు 1వ వార్డు అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నట్లు కౌన్సిలర్ జాడి వినోద్‌కుమార్ పేర్కొన్నారు.

## అనుమతులు లేకుండా ఫంక్షన్ హాల్ నిర్వహణపై కార్యదర్శికి ఫిర్యాదు

**లేఅవుట్, డీటీసీపీ అనుమతులపై విచారణ జరపాలని డిమాండ్**



**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రహ్లాద్ ముండే ఫంక్షన్ హాల్ నిర్వహణపై మండోకర్ అనిల్ గ్రామపంచాయతీ ప్రత్యేక కార్యదర్శి శివకుమార్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫంక్షన్ హాల్ నిర్మాణం, నిర్వహణకు సంబంధించి అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశంపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. ఫంక్షన్ హాల్‌కు లేఅవుట్, డీటీసీపీ తదితర అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారంటూ అనిల్ ఆరోపించారు. గతంలో గ్రామపంచాయతీ అధికారులు రెండుసార్లు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొంటూ, ఆ నోటీసుల అనంతరం ఎలాంటి చర్యలు తీసుకున్నారో అధికారులు స్పష్టం చేయాలని కోరారు. నోటీసులు ఇచ్చినప్పటికీ కార్యకలాపాలు కొనసాగుతున్నట్లయితే అందుకు కారణాలు ఏమిటో వెల్లడించాలని అన్నారు. అలాగే ఫంక్షన్ హాల్‌కు విద్యుత్ కనెక్షన్ ఎలా మంజూరైందనే అంశంపైనా సంబంధిత అధికారులు పరిశీలన చేయాలని అనిల్ కోరారు. విద్యుత్ కనెక్షన్ కోసం సమర్పించిన పత్రాలు, భవనానికి సంబంధించిన అనుమతులు, గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారి పక్కన ఫంక్షన్ హాల్ ఉండటంతో పార్కింగ్, వాహనాల రాకపోకలు, ప్రజల భద్రత తదితర అంశాలను కూడా అధికారులు పరిశీలించాలని కోరారు. ఫంక్షన్ హాల్‌కు సంబంధించిన అనుమతులు, గతంలో జారీ చేసిన నోటీసులు, విద్యుత్ కనెక్షన్ మంజూరు విధానంపై పూర్తిస్థాయి విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని మండోకర్ అనిల్ డిమాండ్ చేశారు.

## రూ.20 లక్షల ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ క్లెయిమ్ అందజేత



**మంచిర్యాల, 23,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లాలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ముల్కల బ్రాంచ్ ఆధ్వర్యంలో ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్‌కు సంబంధించిన రూ.20 లక్షల క్లెయిమ్ మొత్తాన్ని లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ రాజశేఖర్, అకౌంటెంట్ దత్తయ్య, క్యాషియర్ మానస, ఎస్‌బీఐ జనరల్ బీడీఎం ప్రసన్నకుమార్, వినయ్, కార్పొరేటర్ బియ్యాల త్రివేణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించడంలో బీమా ఎంతో కీలకమని పేర్కొన్నారు. అనుకోని ప్రమాదాలు, కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురైన సమయంలో బీమా పథకాలు కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## జిల్లా ఆసుపత్రిలో విద్యుత్ కష్టాలు

**జనరేటర్, లిఫ్ట్ పనిచేయడం లేదని ఆరోపణ**

**రోగుల ఇబ్బందులపై కలెక్టర్‌కు సీపీఎం వినతి**

**24 గంటల విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్**



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ సరఫరా, జనరేటర్, లిఫ్ట్ సదుపాయాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆసుపత్రికి రోజురోజుకూ రోగుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో మౌలిక సదుపాయాల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇటీవల ఆసుపత్రిలో విద్యుత్ అంతరాయం ఏర్పడి సుమారు 5--6 గంటలపాటు ఇబ్బందులు తలెత్తాయని తెలిపారు. అత్యవసర వైద్య సేవలు, వైద్య పరికరాలు, పరీక్షా పరికరాలు, ఆక్సిజన్ సంబంధిత సదుపాయాల నిర్వహణకు నిరంతర విద్యుత్ అవసరమని పేర్కొన్నారు. గతంలో ఆందోళనల అనంతరం వినియోగంలోకి తీసుకొచ్చిన జనరేటర్ ప్రస్తుతం కొన్ని నెలలుగా సక్రమంగా పనిచేయడం లేదని ఆరోపించారు. అదేవిధంగా లిఫ్ట్ పనిచేయకపోవడంతో పై అంతస్తుల్లో చికిత్స పొందుతున్న వృద్ధులు, గర్భిణీలు, నడవలేని రోగులు, శస్త్రచికిత్స అనంతరం చికిత్స పొందుతున్న వారు మెట్లను ఆశ్రయించాల్సి వస్తోందని తెలిపారు. జనరేటర్‌ను మరమ్మతు చేసి అందుబాటులోకి తీసుకురావాలని, అవసరమైతే కొత్త జనరేటర్ ఏర్పాటు చేయాలని కోరారు. విద్యుత్ అంతరాయం సమయంలో జనరేటర్ ఆటోమేటిక్‌గా పనిచేసేలా వ్యవస్థను పటిష్టం చేయాలని, లిఫ్ట్‌ను తక్షణమే మరమ్మతు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఆసుపత్రిలో విద్యుత్, జనరేటర్, లిఫ్ట్ తదితర కీలక సదుపాయాలపై ప్రత్యేక తనిఖీ నిర్వహించి, నిరంతర పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు అశోక్, కార్తిక్, టికానంద్, రాజేందర్, నాయకులు నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## రోగుల చెంతకు జాబరే పెంటు.. ఆరోగ్య పరిస్థితిపై ఆరా

**ఆసుపత్రి రోగుల పరామర్శ.. వైద్య సేవలపై పరిశీలన**



**వాంకిడి సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)**వాంకిడి మండల సింగిల్ విండో చైర్మన్ జాబరే పెంటు ఆసుపత్రిని సందర్శించారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు రోగులకు అందుతున్న వైద్య సేవలు ఆసుపత్రిలోని సౌకర్యాలపై ఆరా తీశారు రోగులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించేలా వైద్యులు ఆసుపత్రి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జాబరే పెంటు సూచించారు రోగులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆసుపత్రి సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు

## కేకే ఓసీపీ ఉత్పత్తి వేగం పెంచాలి.

**ఓబీ తొలగింపు పనుల్లో వేగం..**

**భద్రతకు అధిక ప్రాధాన్యం: సింగరేణి డైరెక్టర్ కె. వెంకటేశ్వరులు.**



**మందమర్రి, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియాలోని కేకే ఓపెన్ కాస్ట్ గనిని సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్) కె. వెంకటేశ్వరులు బుధవారం సాయంత్రం సందర్శించారు. కార్పొరేట్ సీపీఅండ్‌పీ ఏ. మనోహర్, మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణతో కలిసి గనిలోని వివిధ విభాగాలను పరిశీలించారు.గనిలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, నాణ్యత, రవాణా, భద్రతా చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత త్రైమాసిక లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు ఉత్పత్తి ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడంతో పాటు నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి చర్యలు తీసుకోవాలన్నారు.

**ఓబీ తొలగింపుపై ప్రత్యేక దృష్టి**

కేకే ఓసీపీలో ఎక్స్‌ప్రెస్‌వే ఓబీ కాంట్రాక్టర్లతో డైరెక్టర్ సమావేశమై పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఓబీ తొలగింపు పనులను మరింత వేగంగా చేపట్టాలని, సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించుకుని పనుల్లో జాప్యం లేకుండా చూడాలని సూచించారు.ఉత్పత్తితో పాటు కార్మికుల భద్రతకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే నిర్దేశిత లక్ష్యాలను సాధించవచ్చన్నారు. గని పరిసరాల్లో పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో కేకే ఓసీపీ ప్రాజెక్టు అధికారి రాంబాబు, సేఫ్టీ అధికారి పైదయ్య, ఎస్అండ్‌పీసీ (ఏఎస్ఓ) వెంకటేశ్వర్‌రెడ్డి, కేకే ఓసీపీ అధికారులు,

## టీఎన్జీవో హౌసింగ్ బోర్డు సొసైటీలో వైభవంగా వినాయక నిమజ్జన శోభాయాత్ర



**మంచిర్యాల,23, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):**మంచిర్యాల జిల్లా టీఎన్జీవో హౌసింగ్ బోర్డు సొసైటీ శ్రీ సిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. నవరాత్రుల సందర్భంగా భక్తిపూర్వకంగా ప్రత్యేక పూజలు అందుకున్న శ్రీ సిద్ధి వినాయకుడికి బుధవారం సంప్రదాయబద్ధంగా చివరి పూజలు నిర్వహించారు. అనంతరం బ్యాండ్ మేళతాళాల నడుమ వినాయకుడి నిమజ్జన శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. కాలనీవాసులు, మహిళలు, చిన్నారులు, కమిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ సందడి చేశారు. భక్తుల జయజయధ్వానాల మధ్య శోభాయాత్ర కొనసాగింది. అనంతరం వినాయక విగ్రహాన్ని గోదావరి నదిలో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి, కార్యనిర్వాహక అధ్యక్షుడు గుండేటి యోగేశ్వర్, కార్యదర్శి కస్తూరి నాగేశ్వర్, నాయకులు పొన్న మల్లయ్య, బి. రామ్మోహన్, హన్మంతరావు, మహిళా ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## వరసిద్ధి వినాయకుని నిమజ్జనానికి ఘనమైన ఏర్పాట్లు



**మంచిర్యాల,23, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల పెయింటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వరసిద్ధి వినాయకుని నిమజ్జనోత్సవానికి ఘనంగా ఘనమైన ఏర్పాట్లను సిద్ధం చేశారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పెయింటింగ్ కార్మిక సంఘం అధ్యక్షులు మంసర్ల సదానందం మాట్లాడుతూ, వినాయకుని ఆశీస్సులతో కార్మికులు, వారి కుటుంబాలు, భక్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. స్వామివారి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో జిల్లా పెయింటింగ్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఎండి రఫీ, పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్, ఉపాధ్యక్షులు దాసరి రాజబాబు, ముఖ్య సలహాదారులు గుడికాందుల సంపత్, రాజబాబు, కిషన్ నాయక్, రొడ్డ రవి, సురేందర్, తిరుపతి, లోకేష్, సురేష్, రాజేష్, రెడ్డి, రాజు, దుర్గం స్వామి తదితరులు పాల్గొన్నారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

: ఎస్సై విక్రమ్

ఘనంగా గణేష్ వేడుకలు.. పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం

రూ. 23 వేలకు గణేష్ లడ్డూ దక్కించుకున్న సునీల్ పటేల్



సిరికొండ, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి )సిరికొండ మండల కేంద్రంలోని 'యువ చైతన్య యూత్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని బుధవారం స్థానిక ఎస్సై విక్రమ్ సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా యువకులు, పిల్లల కోసం నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఎస్సై చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.?ఈ సందర్భంగా ఎస్సై విక్రమ్ మాట్లాడుతూ... పిల్లలు కేవలం చదువుకే పరిమితం కాకుండా, శారీరక, మానసిక వికాసానికి తోడ్పడే క్రీడల్లో కూడా చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే వినాయక నిమజ్జన వేడుకలను శోభాయాత్రగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అత్యంత ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని యూత్ సభ్యులకు, గ్రామస్థులకు సూచించారు.రూ. 23 వేలకు లడ్డూ ప్రసాదం..మండపం వద్ద ఎంతో ఉత్సాహంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలో ప్రముఖ నాయకులు సునీల్ పటేల్ రూ. 23,000/- (ఇరవై మూడు వేల రూపాయలు) పలికి స్వామివారి దివ్య లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో 'యువ చైతన్య యూత్' సభ్యులు, గ్రామ పెద్దలు, పిల్లలు మరియు గ్రామస్థులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా మల్లేష్..

ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ సోహెల్



సారంగాపూర్, సెప్టెంబర్ 23, ప్రజాజ్యోతి:సారంగాపూర్ మండల కాంగ్రెస్ కమిటీలో నూతనంగా పలువురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా యువకుడు కుర్మే పెద్దోళ్ల మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ సోహెల్ ఏకగ్రీవంగా ఎన్నికై నియమితులయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మల్లేష్, సయ్యద్ సోహెల్ మాట్లాడుతూ.. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.నూతనంగా ఎన్నికైన నాయకులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

# 25న నిర్మల్ పట్టణంలో జరగనున్న గణేష్ నిమజ్జనానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు

గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై డీఐజీ ఆర్. భాస్కరన్ సమీక్ష



ఖానాపూర్ సెప్టెంబర్ 23(ప్రజాజ్యోతి) నిర్మల్ జిల్లా కేంద్రంలో జరగబోయే గణేష్ నిమజ్జన కార్యక్రమం పట్ల బాసర జోన్--2 డీఐజీ ఆర్. భాస్కరన్, బుధవారం నిర్మల్ జిల్లాను సందర్శించారు. జిల్లా పోలీస్ గెస్ట్ హౌస్‌కు చేరుకున్న డీఐజీకి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల,పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం డీఐజీ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఈ నెల 25న నిర్మల్ పట్టణంలో జరగనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులతో సమీక్షించారు. నిమజ్జన శోభాయాత్ర మార్గాలు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, సీసీ కెమెరాల పర్యవేక్షణ, ప్రజల భద్రత తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం బాసరలో గణేష్ నిమజ్జనం జరిగే ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన డీఐజీ, నిమజ్జన కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, బాసర ఎస్ హెచ్ ఓ,సీఐ దీపక్, ఎస్ ఐ శ్రీకాంత్ తదితర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం నిర్మల్ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ఖానాపూర్,నిర్మల్,ముధోల్ కాగా పట్టణాల్లో ముఖ్యమైన గణేష్ విగ్రహాలను 25 న నిమజ్జనం చేయనున్న దృశ్య దృష్టి సారించి పగడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ మేరకు జిల్లా ఎస్పీ జానకి షర్మిల వివరిస్తూ ఇప్పటికే పూర్తిస్థాయిలో జిల్లాలోని పోలీసులతో సమీక్ష సమావేశాలు నిర్వహించామని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా జరిగేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు

## కూచిపూడి వీణ విభాగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి అవార్డులు పొందిన కళాకారులను అభినందించిన కలెక్టర్



ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23,(ప్రజా జ్యోతి) హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో సికారం థియేట ర్స్ ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర సంగీత నాట్య కళానిలయం విద్యార్థులు కూచిపూడి, వీణా విభాగాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి సిద్ధేంద్ర యోగి మె మెంటోలతో పాటు సీనియర్లకు "నృత్య రత్న", జూనియర్లకు "నాట్య చంద్రిక", వీణా విద్యార్థులకు "వీణావి పంచి", గురువు కవితను ప్రతిష్ఠాత్మక "నాట్య తపస్వి బిరుదులను ప్రదానం చేసి సత్కరించారు.ఈ సంద ర్భంగా బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో నృత్య గురువు కవిత, డా. జీవిత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ మాహ్ వేడుకల్లో భాగంగా.. ఆహార వైవిధ్యం, పోషకాహార ప్రాధాన్యాలపై అవగాహన






ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23,(ప్రజా జ్యోతి) 9వ జాతీయ పోషణ్ మాహ్ వేడుకల్లో భాగంగా స్థానికంగా లభించే ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలపై పట్టణంలో ప్రత్యేక వర్క్‌షాపులు, పోషకాహార స్టాళ్ల ప్రదర్శన అట్టహాసంగా నిర్వహించారు. స్థానిక లభ్యతతో ఉండే పౌష్టికాహారం, ఆహార వైవి ధ్యం, ప్రొటీన్లు అధికంగా ఉండే ఆహార పదార్థాల ప్రాముఖ్యతను ఈ వేదిక ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి మున్సిప ల్ ఛైర్మన్ బండారి అనుష, మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీ కాంత్ రెడ్డి, అధ్యక్షత వహించి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులు, బాలింతలలో పోషకాహార లోపాన్ని నివారించడంలో అంగన్ వాడీ సేవల పాత్ర ఎంతో కీలక మని కొనియాడారు. స్థానికంగా పండే తృణధాన్యాలు, ఆకుకూరలు, పోషక విలువలతో కూడిన ఆహారా న్ని దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. అంగన్ వాడీ సేవల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ, కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న సూపర్ వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లను గుర్తించి ఘనంగా సత్కరించారు. వారి నిరంతర కృ షిని అభినందిస్తూ 'పోషణ్ ఛాంపియన్' పురస్కారాలను అందజేశారు.ఈ కార్య క్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్కా, ఆయుష్ నోడల్ అధికారి చంద్రశేఖర్, డిపిఒ ప్రీతల్, మెప్మా పిడి రాజు,, ఆయు ర్వేద వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారా నికి సర్పంచ్‌లు-- పంచాయ తీ కార్యదర్శుల సమన్వ యం అవసరం

ఎమ్మెల్యే పాయల్ శంకర్




**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23,(ప్రజా జ్యోతి)** గ్రామీణ ప్రాంత ప్రజల సమ స్యల పరిష్కారానికి సర్పం చ్ లు కార్యదర్శుల సమన్వయం అవసరమని ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల శం కర్ అన్నారు.ఆదిలాబాద్ రూరల్ మండల ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సాధారణ సర్వసభ్య సమావేశానికి ఆదిలా బాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరి తగతిన పరిష్కరించేందుకు సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటికి ప్రాధాన్యత క్రమంలో పరిష్కార మార్గాలను రూపొందించు కోవాలని అన్నారు.ప్రతి గ్రామ పంచా యతీకి కనీసం రాబోయే 10 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర కార్యాచరణ ప్రణాళిక (యాక్షన్ ప్లాన్) సిద్ధం చేసుకోవాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచించారు. గ్రామంలో అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులు,ప్రజా సౌకర్యాల ను గుర్తించి వాటిని దశలవారీగా పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందిం చుకోవాలని తెలిపారు.మండల స్థాయి అధికారులు సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రస్థాయి సిబ్బందికి అవసరమైన మా ర్గదర్శకత్వం అందిస్తూ, స మస్యల పరిష్కారంలో వారికి సహకరించాలని ఎమ్మె ల్యే కోరారు. ప్రజలకు మెరు గైన సేవలు అందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వ యంతో పనిచేయాలని అన్నారు.ఈ సమా వేశంలో మండల స్థా యి అధికారులు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరు లు పాల్గొన్నారు.

## జిల్లా అగ్నిమాపక అధికారిగా మామిడి భగవాన్ రెడ్డి పదవీ బాధ్యతలు



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా అగ్నిమా పక అధికారిగా మామిడి భ గవాన్ రెడ్డి బుధవారం పద వీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ రాజర్షి షాను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశా రు.ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాం క్షలు తెలుపుతూ, అగ్నిమాపక శాఖ కార్యక లాపాలు సమర్థ వంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ జయత్రం, ఫైర్ ఫైటర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ జీవితకాల సభ్యులకు గుర్తింపు కార్డులు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 22:(ప్రజా జ్యోతి)** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆదిలాబాద్ జిల్లా శాఖలో నూతనంగా జీవితకాల సభ్యత్వం పొందిన 30 మంది సభ్యులకు గుర్తింపు కార్డులను జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ రాజర్షిషా మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఇండియ న్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జిల్లాలో ప్రజలకు మరింత విస్తృతంగా సేవా కార్యక్ర మాలు నిర్వహించాలని సూచించారు. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే సమయంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ అండగా నిలిచి సంస్థ సేవాకార్యక్రమాల ద్వారా జిల్లాకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. నూతనంగా జీవితకాల స భ్యత్వం పొందిన సభ్యులు సంస్థ ఆశయాలకు అనుగుణంగా చురుకుగా పనిచే యాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీ బాల శంకర్ కృష్ణ మాట్లాడుతూ, రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 24,నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమై, అక్టోబర్ 4,న ఎన్నికలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. సమా జసేవ పట్ల ఆసక్తి, సేవా దృక్పథం ఉన్న ప్రతి ఒక్కరూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసై టీలో సభ్యత్వం తీసుకుని ప్రజా సేవలో భాగస్వాములు కావాలని కోరారు.రెడ్ క్రాస్ సొసైటీని జిల్లాలో మరింత బలోపేతం చేసి, రక్త దానం, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, ఆరోగ్య, ఇతర మానవతా సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందు కు ప్రతి సభ్యుడు కృషి చేయాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతిని ధులు భీంసేన్ రెడ్డి, ఉరే గణేష్, మసూద్, పాసుపుల రాజు, కొట్టవార్ రాజేశ్వర్, వోట్కుర్ లక్ష్మీనారాయణ, జంగం సంతోష్, లింగంపల్లి నర్సింహులు, మేకల జితేందర్, లోకిరే మనోహర్, శ్రీని వాస్, నారాయణ, నిర్మల తదితరులు, నూతన జీవిత కాల సభ్యులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు

గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై డీఐజీ ఆర్. భాస్కరన్ సమీక్ష



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 23 ,( ప్రజాజ్యోతి ).** బాసర జోన్--2 డీఐజి ఆర్. భాస్కరన్, బుధవారం నిర్మల్ జిల్లాను సందర్శించారు. జిల్లా పోలీస్ గెస్ట్ హౌస్‌కు చేరుకున్న డీఐజీకి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం డీఐజీ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఈ నెల 25న నిర్మల్ పట్టణంలో జరగనున్న గణేష్ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులతో సమీక్షించారు. నిమజ్జన శోభాయాత్ర మార్గాలు, బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, సీసీ కెమెరాల పర్యవేక్షణ, ప్రజల భద్రత తదితర అంశాలపై అధికారుల కు సూచనలు చేశారు.అనంతరం బాసరలో గణేష్ నిమజ్జనం జరిగే ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన డీఐజీ, నిమజ్జన కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, బాసర ఎస్హెచ్ఓ/ సిఐ దీపక్, ఎస్ఐ శ్రీకాంత్ తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# చిన్నారుల వార్డులో అగ్ని ప్రమాదం బాధాకరం



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యురాలు నీలా దేవి రిమ్స్‌లో అగ్నిప్రమాద బాధి తులను,గాయపడి ప్రైవేట్ ఆసుపత్రిలలో చికిత్స పొం దుతున్న చిన్నారులను పరి శీ లించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ క మిషన్ సభ్యురాలు

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23,(ప్రజా జ్యోతి)** అదిలాబాద్ రిమ్స్ లో షార్ట్ సర్క్యూట్ వల్ల ఏసీ రేడియేటర్ పేలి చిన్నారులు మృతి చెందడం చాలా బాధాకరమని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి వాపోయారు. మంగళవారం ఆది లాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో చోటుచేసుకున్న అగ్నిప్రమాద ఘటనలో బాధితులను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, కమిషన్ సభ్యురాలు కుస్రం నీలాదేవి పరామర్శించారు. ఆసుప త్రిని సందర్శించిన రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ సభ్యు రాలు చికిత్స పొందుతున్న చిన్నారులు, వారి తల్లిదం డ్రులను కలిసి ఘటన వివ రాలను అడిగి తెలుసుకు న్నారు. అగ్నిప్రమాదంలో ఇచ్చొడ,గిన్నెరాకి చెందిన శిశువులు మృతి చెందడం పట్ల ఎస్సి, ఎస్టీ కమిషన్ స భ్యురాలు తీవ్ర విచారం వ్య క్తం చేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిష న్ సభ్యురాలు కుస్రం నీలా దేవి మాట్లాడుతూ ఆదిలా బాద్ జిల్లా ప్రజలు భరోసాతో రిమ్స్ ఆసుపత్రికి వస్తారని అన్నారు. ప్రవేటు ఆసుపత్రిల్లో చికిత్స పొందుతు న్న చిన్నారులను పరిశీలించారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని దానికి ప్రభుత్వ మే పూర్తి బా ధ్యత వహించాలని, బాధితుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఆసుపత్రుల్లో భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ సభ్య రాలు కుస్రం నీలాదేవి పేర్కొ న్నారు. ఈ కార్యక్రమం లో ఆదిలాబాద్ డిసీసీ డైరెక్టర్ మెస్రం పరమేశ్వర్, రాయి గూడ సర్పంచ్ పెందూర్ లక్ష్మణ్ రావు తదితరులు పా ల్గొన్నారు.

## నర్సాపూర్ గ్రామస్తుల భూ సమస్యను పరిష్కరించిన జిల్లా కలెక్టర్



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23,(ప్రజా జ్యోతి)** గత పదేళ్లుగా పట్టాల కోసం ఎదురుచూస్తున్న ఉట్నూర్ మండలం నర్సాపూర్ గ్రామ స్థల భూసమస్యను జిల్లా కలెక్టర్ రాజర్షిషా చొరవతో పరిష్కరించి బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వారికి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ దీర్ఘకాలిక సమ స్యకు పరిష్కారం చూపినం దుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థాని క సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, తహసిల్దార్ కోట్నాక రఘునాథరావు, న ర్సాపూర్ స్థానిక సర్పంచ్ గెడం జగదిరావు, పట్టాదా రులు, తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ విజన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం




**లక్ష్మణ చాంద, ఆగస్టు 23 (ప్రజా జ్యోతి)** వరల్డ్ విజన్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం రోజున రాచపూర్ గ్రామంలోని లింగన్న కుటుంబానికి చిన్న హోటల్ నిర్వహించుకోవడానికి వారి కుటుం బానికి 20వేల రూపాయల అవసరమైన సామగ్రిని అందించి వారి కుటుంబాన్ని ఆదుకున్నారు. ఈ కార్యక్రమానికి వరల్డ్ విజన్ ఇండియా ప్రాజెక్ట్ ఆఫీసర్ బ్రహ్మన్న, వారి సిబ్బంది, గ్రామ సర్పంచ్ భూసి ముత్యం, ఉప సర్పంచ్ బన్నెబోయిన పోశెట్టి, గ్రామ సెక్రెటరీ శైలజ వీడీసీ సభ్యులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు

## ఇంట్లోకి చొరబడి ప్రేమ వివాహం చేసుకున్న వధువును ఎత్తుకెళ్లిన కుటుంబ సభ్యులు

**జన్నారం,సెప్టెంబర్23(ప్రజాజ్యోతి)** ప్రేమ వివాహం చేసుకున్న భార్యను కుటుంబ సభ్యులు కిడ్నాప్ చేసి తీసుకెళ్లారంటూ జన్నారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. ఎస్.ఐ ఉదయ్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం జన్నారం మండలం వినాయక్ నగర్ కు చెందిన సిరివేణి నాగరాజు (22) అనే యువకుడు ఎండపల్లి మండలం గుడిసెలపేట గ్రామానికి చెందిన సబ్బు శృతి (22) అనే యువతిని ఈనెల 17న ప్రేమ వివాహం చేసుకుని ఇంటికి తీసుకొచ్చాడు. 22.09.2026న సాయంత్రం 6.30 గంటల ప్రాంతంలో శృతి తండ్రి తిరుపతి, తల్లి లావణ్య, బంధువులు తడివేణి భాగ్యమ్మ, సబ్బు సంతోష్ తదితరులు రెండు ఎర్టిగా కార్లలో నాగరాజు ఇంటికి వచ్చారు. ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి నాగరాజు, అతని తల్లి పద్మ పై దాడి చేసి, శృతిని బలవంతంగా కిడ్నాప్ చేసి తీసుకెళ్లారని నాగరాజు ఫిర్యాదులో పేర్కొన్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు నిందితులు తిరుపతి, నరేష్, రాజేష్ తదితరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు.

## మారుమూల గిరిజన గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరించాలని సూచించిన ఆల్ ఇండియా కాంగ్రెస్ మహిళా కార్యదర్శి బి.ఆదిత

16 తేదీ రోజున చీలపల్లి,మేడిపల్లి, పెద్ద మాలిని గ్రామల సందర్శన:
మూడు గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న 7 గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న మొబైల్ జియో సిగ్నల్స్ పై:
జియో రాష్ట్ర అధికారుల తో మాట్లాడి త్వరలో జియో సిగ్నల్ సేవలు ప్రారంభించేలా కృషి చేస్తానని ప్రజలకు హామీ:
బిఎస్ఎన్ఎల్ మొబైల్ సిగ్నల్ నెట్వర్క్ సమస్యలపై సంబంధిత శాఖ రత్న కుమార్ తో మాట్లాడి వెంటనే పరిచరించే దిశగా చర్యలు చేపట్టాలని:వినతి పత్రం సమర్పించిన జాతీయ కాంగ్రెస్ మహిళా కార్యదర్శి బి.ఆదిత:










**సెప్టెంబర్23,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి కబీర్ అహ్మద్:** కొమురం భీం ఆసిఫాబాద్ సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగ జ్నగర్ మండలంలోని మారు మూల గిరిజన గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఈనెల 15వ తేదీ రోజున జిల్లా కలెక్టర్ కె.హరిత దృష్టికి తీసుకు వెళ్లి వెంటనే పరిష్కరించాలని చర్చించిన ఆల్ ఇండియా కాంగ్రె స్ మహిళా కార్యదర్శి బి ఆదిత. 16వ తేదీ ఆదివాసి గిరిజన గ్రామాలైన పెద్ద మాలిని అదేవి ధంగా సిర్పూర్ (టి) మండలం లోని చిలపల్లి, మేడిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని 7 గ్రామ లను సందర్శించిన జాతీయ కాంగ్రెస్ మహిళా కార్యదర్శి బి.అధిత ఇంటింటి పర్యటనలో భాగంగా పలు సమస్యలను గ్రామస్తులు వీరిదృష్టికి తీసుకురా వడంతో అందులో ప్రధాన సమ స్య జియో బిఎస్ఎన్ఎల్ మొబైల్స్ సిగ్నల్స్ నెట్వర్క్ టవర్ల సమస్యలు ఉన్నాయని గ్రామస్తులు విన్నవించారు. ఆదివాసి గ్రామస్తుల ప్రజల సమస్యలను విన్న ఆల్ ఇండియా కాంగ్రెస్ మహిళా కార్యదర్శి బి.అదిత. బిఎస్ఎన్ఎల్ టవర్ మొబైల్ సిగ్నల్ సమస్యను సంబంధిత శాఖ అధికారి రత్న కుమార్ ను స్వయంగా కలిసి వెంటనే బిఎస్ఎన్ఎల్ టవర్ ను నిర్మించి సిగ్నల్ సమస్య లేకుండా చూడాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. అదే విధంగా జీటీ టవర్లకు సిగ్నల్ వెంటనే ప్రారంభించేందుకు జియో రాష్ట్ర అధికారు లతో మాట్లాడి త్వరలో జియో సేవలు అందు బాటులో ఉండే విధంగా చర్యలు చేపటం జరుగుతుందని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఆదివాసి గిరిజన మారుమూల గ్రామాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆల్ ఇండియా కాంగ్రెస్ మహిళ కార్యదర్శి బి. అధితకు గిరిజన గ్రామాల ఆదివాసి ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా వాతావరణంలో జరుపుకోవాలి

జిల్లా ఎస్పీ నితికా పంత్,ఆదేశాల మేరకు డీఎస్పీ వహీదుద్దీన్ సూచనతో

కౌటాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్,సిర్పూర్(టి) ఎస్ఐ సాగర్,చింతల మానేపల్లి ఎస్ఐ కమలాకర్ బెజ్జూర్ ఎస్ఐ విజయ్ కుమార్ లతో కలిసి:

50 మంది పోలీస్ సిబ్బందితో సిర్పూర్ టౌన్ లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ:



**సెప్టెంబర్23,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి, ఎండి కబీర్ అహ్మద్:** కొమరం భీం ఆసిఫాబాద్ సిర్పూర్ (టి)లో వినాయక నిమజ్జనల సందర్భంలో జిల్లా ఎస్పీ నీతిక పంత్ ఆదేశాల మేరకు సిర్పూర్ కాగజ్నగర్ డిఎస్పి వహీదోద్దీన్ సూచన అనుసారం కౌటాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, ఆధ్వర్యంలో సిర్పూర్(టి) ఎస్ఐ,డి.సాగర్, చింతల మానేపల్లి ఐఎస్. కమలాకర్, బెజ్జూర్ ఎస్సై విజయ్ కుమార్ లతో కలిసి 50 మంది పోలీస్ సిబ్బందితో మంగళవారం ఫ్లగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమము సిర్పూర్(టి)పోలీస్ స్టేషన్ నుండి బస్టాండ్ మీదుగా,పెట్ మహిళ చేరుకొని,డొనల్ ఏరియా లోని జై భీమ్ నగర్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించారు. అనంతరం కౌటాల సిఐ సంతోష్ కుమార్ వినాయక నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో పోలీసు వారి సూచనలు పాటిస్తూ పోలీసులకు సహకరించి ఎలాంటి అవాంఛనీయ ఘట నలకు తావు లేకుండా భక్తిశ్రద్ధలతో జరుపు కోవాలని పోలీసుల నీ అమ్మ నిబంధనల పై వివరించి విశ్లేషించి కులుప్తముగా అవగాహన కల్పించారు అనంతరం కౌటాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ..ఊరేగింపులలో డీజేలకు ఎలాంటి అనుమతి లేదని అన్నారు. పోలీస్ సిబ్బందికి సహకరించా లని సూచించారు. నిమజ్జనం ప్రదేశాల వద్ద పోలీసుల సూచనలు పాటించాలని అన్నారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా కార్యచరణ చేయాలని ఆదేశించారు. గణేష్ నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. మద్యం సేవించి ర్యాలీలో పాల్గొని అవాంఛనీయ ఘటనలకు కారణ మయ్యే వారిపై చట్టరీత్యా చర్యలు చేపట్టడం జరుగు తుందని హెచ్చరించారు. పోలీసుల సూచనలను నిబంధనలను పాటిస్తూ జరుపుకోవాలని సిఐ సంతోష్ కుమార్ స్పష్టం చేశారు.

# గణపతి నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన బందోబస్తు

**బాసర జోన్ డీఐజీ ఆర్. భాస్కరన్**

**రిమ్స్ ఘటనలో మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి**

**నిమజ్జన ప్రాంతాల్లో భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**సీసీటీవీ, డ్రోన్ కెమెరాలతో నిమజ్జన కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలి**

**పెనుగంగ నిమజ్జనప్రాంతం, రిమ్స్, కమాండ్ కంట్రోల్ సెంటర్, వన్ టౌన్ పోలీస్ స్టేష న్‌ను పరిశీలించిన డీఐజీ**






**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23,(ప్రజా జ్యోతి)** గణపతి నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన బంధుబస్తు ఏ ర్పాటు చేసినట్లు బాసర జో న్ డిఐజి ఆర్ భాస్కరన్ ఐపిఎస్ స్పష్టం చేశారు. బాసర జోన్ డీఐజీ ఆర్. భాస్కరన్ ఐపీఎస్ బుధ వా రం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి చేరుకున్న డీఐజీకి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా సాయుధ పోలీస్ బలగాల నుంచి గౌరవ వందనం స్వీక రించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న గణపతి నిమజ్జన ఉత్సవాల భ ద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులతో సమీక్షించారు. నిమజ్జన కార్యక్రమాలు ప్ర శాంతంగా, ఎలాంటి అవాం ఛనీయ ఘటనలకు తావు లేకుండా జరిగేలా ముందస్తు ప్రణాళికతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. నిమజ్జన మార్గాల్లో ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ తీగలు, వాహ నాల రాకపోకలు, భక్తుల భద్రత వంటి అంశాలపై ప్ర త్యేక దృష్టి పెట్టాలని తెలి పారు. జైనథ్ మండలం పెనుగంగ వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రాంతాన్ని డీఐ జీ పరిశీలించారు. నిమజ్జన సమయంలో భక్తులు, వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసర మైన భద్రతా చర్యలు చేపట్టాలని, విధు ల్లో ఉన్న పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమం ఎలాంటిలోటు పాట్లు లేకుండా సజావుగా పూర్తయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పనిచేయాలని తెలిపారు.

**రిమ్స్ ఘటనపై డీఐజీ ఆర్. భాస్కరన్ ఐపీఎస్ ఆరా**

అనంతరం రిమ్స్ ఆసుపత్రిని సందర్శించిన డీఐజీ ఆర్. భాస్కరన్ ఐపీఎస్ ఇటీవల జరిగిన ఏసీ పేలుడు ఘట నపై వివరాలు అడిగి తెలు సుకున్నారు. ఘటన జరిగిన సమయంలో 27 మంది చిన్నారు లు ఆసుపత్రిలో చికి త్స పొందుతుండగా, ఘటన అనంతరం చికిత్స పొం దుతూ రెండు రోజుల వ్యవధిలో ఐదుగురు చిన్నారులు మృతి చెందడం అత్యంత బాధాకరమని తెలిపారు. మృతి చెందిన చిన్నారు ల కుటుంబ సభ్యులకు డీఐజీ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఘటనకు దారితీసిన పరిస్థితులు, సంఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలు సుకున్నారు. గణపతి నిమజ్జన ఉత్సవాల బందోబస్తులో జిల్లా పోలీస్ యంత్రాంగం నిమగ్నమై ఉన్న సమయంలో ఘటన సమాచారం అందిన వెంటనే క్షణాల వ్యవధిలో స్పందించి సహాయక చర్యలు చేపట్టిన పోలీస్ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది కృషిని డీఐజీ అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించడం, సమన్వయంతో సహాయక చర్య లు చేపట్టడం వల్ల ప్రాణ నష్టాన్ని తగ్గించేందుకు సాధ్య మైనంత వరకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. అనంతరం ఆదిలాబాద్ క మాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన డీఐజీ సీసీటీ వీ కెమెరాల పనితీరు, పర్య వేక్షణ విధానాన్ని పరిశీలించారు. గణపతి నిమజ్జన ఉత్సవాల సమయంలో సీసీ టీవీ కెమెరాలతో పాటు డ్రోన్ కెమెరాలను వినియోగి స్తూ ప్రధాన ప్రాంతాలు, నిమజ్జన మార్గాలు, రద్దీ ప్రాంతాలను నిరంతరం పర్యవే క్షించాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞా నా న్ని సమర్థవంతంగా విని యోగిస్తూ బందోబస్తును మ రింత పటిష్టం చేయాలని తెలిపారు. తదుపరి ఆది లాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన డీ ఐజీ పోలీస్ స్టేషన్ నిర్వహణ, పెండింగ్లో ఉన్న కేసుల దర్యాప్తు విధానం వాటి పురోగతి, పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాల స్థితిగతులు, పెండింగ్ కేసుల దర్యాప్తును వే గవంతం చేసి, ప్రజలకు సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని అధికా రులకు సూచించారు. గణపతిని మజ్జన ఉత్సవాల సందర్భంగా పోలీ స్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని డీఐజీ ఆర్. భా స్కరన్ ఐపీఎస్ సూచించారు. భక్తులు కూడా పోలీసులకు సహకరిస్తూ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్, అదనపు ఎస్పీలు పి. మౌనిక ఐపీఎస్, బి. సురేందర్ రావు, ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎ స్, ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎం. వెంకట నర్సయ్య, పట్టణ సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మధ్యే ఉంటూ.. సమస్యలపై ఎప్పటికప్పుడు దృష్టి

**సర్పంచ్ మొహర్లే బాపూజీ పనితీరుపై గ్రామస్థుల ప్రశంసలు**

**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీకి నాయకత్వం వహించడం అంటే కేవలం సమావేశాలకు హాజరు కావడం కాదు.. ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం.. పరిష్కార మార్గాలను అన్వేషించడం.. అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించడం. ఈ విధానంతో సరండి గ్రామపంచాయతీ అభివృద్ధికి తనదైన శైలిలో ముందుకు సాగుతున్న సర్పంచ్ మొహర్లే బాపూజీపై గ్రామస్థులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.

**మాటల కంటే పనికే విలువ**

గ్రామంలో ఏ సమస్య ఎదురైనా దానిపై స్పందించి సంబంధిత సిబ్బందితో చర్చించడం, అవసరమైన చోట ప్రత్యక్షంగా పరిశీలించడం బాపూజీ వ్యవహారశైలిగా స్థానికులు చెబుతున్నారు. ప్రజలు చెప్పే ప్రతి సమస్యకు వెంటనే పరిష్కారం సాధ్యం కాకపోయినా.. సమస్యను పట్టించుకోకుండా వదిలేయకుండా పరిష్కారం కోసం ప్రయత్నించడం తమకు కనిపిస్తోందని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

**వార్డు నుంచి పంచాయతీ వరకు..**

సరండి గ్రామపంచాయతీలోని ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో మౌలిక వసతులపై దృష్టి సారిస్తున్నారని స్థానికులు అంటున్నారు. రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్యం, కాలువలు, తాగునీరు వంటి ప్రజల నిత్యజీవితానికి సంబంధించిన అంశాలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని చెబుతున్నారు.

**వెలుగులు.. పరిశుభ్రత.. పచ్చదబనం**

గ్రామ అభివృద్ధి అంటే కేవలం భవనాలు నిర్మించడం కాదనే భావనతో.. ప్రజలకు అవసరమైన సౌకర్యాలతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంపైనా దృష్టి సారిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. వీధుల్లో పారిశుధ్య నిర్వహణ, చెత్త తొలగింపు, వీధి దీపాల పర్యవేక్షణతో పాటు పచ్చదనానికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా గ్రామానికి కొత్త రూపు తీసుకురావాలనే ప్రయత్నం చేస్తున్నారని అంటున్నారు.

**ప్రజలకు అందుబాటులో ఉండే సర్పంచ్**

సర్పంచ్‌ను కలవడానికి ప్రజలు సంకోచించాల్సిన పరిస్థితి లేకుండా అందుబాటులో ఉంటూ సమస్యలు వినడం బాపూజీ ప్రత్యేకతగా గ్రామస్థులు చెబుతున్నారు. గ్రామంలో ఏ కార్యక్రమం జరిగినా ప్రజలతో కలిసి ఉండేందుకు ప్రయత్నించడం, అవసరమైన సందర్భాల్లో ముందుండి కార్యక్రమాలను పర్యవేక్షించడం ద్వారా ప్రజలతో అనుబంధాన్ని కొనసాగిస్తున్నారని పేర్కొంటున్నారు. అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం గ్రామాభివృద్ధి ఒక్కరి వల్ల సాధ్యం కాదని.. ప్రజలు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని బాపూజీ భావిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. అందుకే అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లే విధానాన్ని అనుసరిస్తున్నారని పేర్కొంటున్నారు.

**రేపటి సరండిపై దృష్టి**

ప్రస్తుతం ఉన్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా.. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే



ఆలోచనతో బాపూజీ ముందుకు సాగుతున్నారని గ్రామస్థులు అంటున్నారు. యువతకు, మహిళలకు, వృద్ధులకు, రైతులకు, నిరుపేదలకు గ్రామస్థాయిలో అవసరమైన సదుపాయాలు మెరుగుపడేలా కృషి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని చెబుతున్నారు. గ్రామం కోసం పనిచేసే నాయకత్వానికి ప్రజల మద్దతు సహజంగానే లభిస్తుందని.. సరండి అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేస్తూ ముందుకు సాగుతున్న సర్పంచ్ మొహర్లే బాపూజీపై స్థానికులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. సరండి మారాలి.. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలి.. గ్రామ అభివృద్ధి ప్రతి కుటుంబానికి కనిపించాలి" అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న బాపూజీ నాయకత్వం రానున్న రోజుల్లో గ్రామానికి మరిన్ని అభివృద్ధి ఫలాలు అందించాలని గ్రామస్థులు ఆకాంక్షిస్తున్నారు.

# సరండి పంచాయతీ ప్రగతిలో కార్యదర్శి సోనం ప్రత్యేక ముద్ర

**ప్రజలకు అందుబాటులో ఉంటూ.. పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యం**

**అభివృద్ధి పనుల సమన్వయంతో గ్రామ ప్రగతికి సహకారం**

**ఆసిఫాబాద్ ఆర్సీ, సెప్టెంబర్ 23 (ప్రజాజ్యోతి):** వాంకిడి మండలంలోని సరండి గ్రామపంచాయతీ అభివృద్ధి పథంలో ముందుకు సాగడంలో పంచాయతీ కార్యదర్శి జాది సోనం తనవంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. పంచాయతీ పరిపాలనలో కార్యదర్శి పాత్ర కీలకంగా ఉండగా, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, పాలకవర్గంతో సమన్వయం చేసుకోవడం, గ్రామంలో చేపట్టే కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించడం వంటి అంశాల్లో సోనం చురుకుగా వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్యం, వీధి దీపాలు, తాగునీరు, పరిసరాల పరిశుభ్రత, మౌలిక వసతులు వంటి ప్రజలకు నిత్యజీవితంలో అవసరమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ముందుకు సాగుతున్నట్లు స్థానికులు తెలిపారు. గ్రామంలో ఏదైనా సమస్య తలెత్తినప్పుడు దానిని సంబంధిత పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో అధికారులతో సమన్వయం చేస్తూ పరిష్కార మార్గాలను అన్వేషిస్తున్నారని పేర్కొన్నారు.

**పాలకవర్గంతో సమన్వయం..**

సరండి గ్రామపంచాయతీ సర్పంచ్ మొహుర్లే బాపూజీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కార్యదర్శి సోనం పరిపాలనా పరంగా సహకరిస్తున్నారని గ్రామస్థులు చెబుతున్నారు. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పంచాయతీ కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్లడంలో ఆమె పాత్ర ఉందని పేర్కొంటున్నారు. గ్రామపంచాయతీలో తీసుకునే నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజల నుంచి వచ్చే వినతులు, పంచాయతీకి సంబంధించిన వివిధ పరిపాలనా అంశాలపై ఎప్పటికప్పుడు దృష్టి పెట్టడం ద్వారా పాలనను ప్రజలకు మరింత చేరువ చేసే ప్రయత్నం చేస్తున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా..**

గ్రామస్థులు తమ సమస్యలను పంచాయతీ కార్యాలయానికి తీసుకువచ్చినప్పుడు వాటిని తెలుసుకుని సంబంధిత అంశాలపై స్పందించడం, అవసరమైన చర్యల కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లడం వంటి కార్యక్రమాల్లో సోనం చురుకుదనం చూపుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. పంచాయతీ కార్యదర్శిగా తన విధులను నిర్వర్తించడంతో పాటు గ్రామాభివృద్ధికి అవసరమైన అంశాలపై పాలకవర్గంతో చర్చిస్తూ ముందుకు సాగుతున్నారని చెబుతున్నారు.

**పరిశుభ్రతకు ప్రాధాన్యం**

గ్రామ పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణపై కూడా పంచాయతీ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ చర్యలు చేపడుతున్నట్లు స్థానికులు తెలిపారు. గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రజల్లో అవగాహన కల్పించడం, చెత్త నిర్వహణ, మురుగు నీటి సమస్యలు తదితర అంశాలపై దృష్టి పెట్టడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పాటుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

**ప్రభుత్వ కార్యక్రమాల అమలులో కీలక బాధ్యత**

ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా గ్రామస్థాయిలో అవగాహన కల్పించడం, సంబంధిత వివరాలను అందించడం, పంచాయతీ పరిపాలనా ప్రక్రియలను సక్రమంగా నిర్వహించడం వంటి బాధ్యతల్లో కార్యదర్శి పాత్ర అత్యంత కీలకం.




ఈ నేపథ్యంలో సోనం తన బాధ్యతలను సమన్వయంతో నిర్వహిస్తూ పంచాయతీ పరిపాలనను ముందుకు తీసుకెళ్తున్నారని స్థానికులు చెబుతున్నారు.

**గ్రామాభివృద్ధికి అందరి సహకారం అవసరం**

ఒక్కరి కృషితోనే గ్రామాభివృద్ధి సాధ్యం కాదని, ప్రజలు, పాలకవర్గం, పంచాయతీ సిబ్బంది, అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ సమన్వయంలో కార్యదర్శి సోనం తన బాధ్యతను నిర్వర్తిస్తూ పంచాయతీ కార్యకలాపాలకు సహకరిస్తున్నారని అభిప్రాయపడుతున్నారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ, పాలకవర్గంతో సమన్వయం చేసుకుంటూ, పంచాయతీ పరిపాలనను సక్రమంగా కొనసాగించేందుకు చేస్తున్న కృషి ద్వారా కార్యదర్శి జాది సోనం సరండి గ్రామపంచాయతీ అభివృద్ధిలో తనదైన పాత్ర పోషిస్తున్నారని పలువురు ప్రశంసిస్తున్నారు. జర్నలిస్ట్ కృష్ణపల్లిసురేష్!.

# జాతీయ ఆయుర్వేద దినోత్సవం రోజే తాళం వేసి ఉన్న ఆయుర్వేద వైద్యశాల

**మంచిర్యాల, 23,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):**జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఆయుర్వేద వైద్య విధానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సమయంలో ఘట్‌కేసర్‌లోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలకు తాళం వేసి ఉండటంపై సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రచారానికి, క్షేత్రస్థాయిలో పరిస్థితులకు భిన్నంగా ఉండటం విచారకరమన్నారు.ఆయుర్వేద వైద్యం భారతీయ సంస్కృతి సంప్రదాయంలో అంతర్భాగమని, సహజ సిద్ధమైన వనమూలికలు, చూర్ణాలు, లేహ్యాలు తదితర ఔషధాలతో అనేక ఆరోగ్య సమస్యలకు చికిత్స అందించే ఈ వైద్య విధానాన్ని ప్రభుత్వం మరింత ప్రోత్సహించాలని వారు కోరారు. ముఖ్యంగా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు, మోకాళ్ల నొప్పులు, కొన్ని చర్మ వ్యాధులు, పక్షవాతం వంటి సమస్యలకు ఆయుర్వేద చికిత్సను ఆశ్రయించే ప్రజలు ఉన్నారని తెలిపారు.ప్రభుత్వం ఒకవైపు ఆయుర్వేద వైద్యాన్ని ప్రోత్సహిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తుండగా, మరోవైపు ప్రజలకు వైద్యం అందించాల్సిన ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల మూసి ఉండటం పట్ల అధికారులు దృష్టి సారించాలని వారు కోరారు. ప్రభుత్వ వైద్యశాలలు నిర్ణీత సమయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఘట్‌కేసర్ ప్రభుత్వ




ఆయుర్వేద వైద్యశాలలో వైద్యులు, సిబ్బంది క్రమం తప్పకుండా అందుబాటులో ఉండేలా చూడాలని, వైద్యశాల పనితీరును సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని వారు కోరారు. ప్రజలకు నిరంతరాయంగా ఆయుర్వేద వైద్య సేవలు అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఆళవందార్ వేణు మాధవ్, మహమ్మద్ రఫీక్ అహ్మద్ డిమాండ్ చేశారు.

# ఐదు రోజులు బ్యాంకింగ్ సేవలకు అంతరాయం..

**మంచిర్యాల ఖాతాదారులు అప్రమత్తం**

**ఏటీఎంలలో నగదు నిల్వ ఉండేలా కేంద్రం సూచనలు..**

**అత్యవసర లావాదేవీలను ముందుగానే పూర్తి చేసుకోవాలి**

**మంచిర్యాల, 23, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు సమ్మెకు సిద్ధమవుతున్న నేపథ్యంలో మంచిర్యాల జిల్లా బ్యాంకు ఖాతాదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. సెప్టెంబర్ 28 నుంచి 30వ తేదీ వరకు బ్యాంకు ఉద్యోగుల సమ్మె జరగనున్న నేపథ్యంలో, దీనికి ముందు వచ్చే సెలవు రోజులతో కలిపి వరుసగా ఐదు రోజుల పాటు బ్యాంకుల సాధారణ శాఖా సేవలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది. దీంతో బ్యాంకుల ద్వారా అనేక రకాల సేవలు పొందుతున్న ఖాతాదారులు తమకు అవసరమైన ముఖ్యమైన లావాదేవీలను ముందుగానే పూర్తి చేసుకోవడం మంచిదని బ్యాంకింగ్ వర్గాలు సూచిస్తున్నాయి. బ్యాంకు సమ్మె నేపథ్యంలో ఖాతాదారులకు ఇబ్బందులు కలగకుండా కేంద్ర ప్రభుత్వం కూడా ముందస్తు చర్యలు చేపట్టింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లోని ఏటీఎంలలో తగినంత నగదు నిల్వ ఉండేలా చూడాలని, అత్యవసర బ్యాంకింగ్ సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఖాతాదారులకు ఎదురయ్యే ఇబ్బందులను వీలైనంత వరకు తగ్గించేలా బ్యాంకులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించింది. ఈ మేరకు ఆర్థిక సేవల విభాగం (డీఎఫ్ఎస్) బ్యాంకుల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించింది.

**వరుస సెలవులు.. ముందస్తు జాగ్రత్త అవసరం**

ఈ నెల 26న రెండో శనివారం, 27న ఆదివారం కాగా, 28 నుంచి 30 వరకు సమ్మె జరగనున్న నేపథ్యంలో బ్యాంకు శాఖలను సందర్శించి పనులు పూర్తి చేసుకోవాలనుకునే ఖాతాదారులకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ముఖ్యంగా నగదు అవసరాలు చెక్కుల క్లియరెన్స్, డీడీలు, బ్యాంకు ధ్రువీకరణ పత్రాలు, రుణాలకు సంబంధించిన పనులు, ఖాతాల్లో నగదు జమ చేయడం, ఉపసంహరించుకోవడం వంటి పనులు ఉన్నవారు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ముందుగానే పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉంది.

**బ్యాంకింగ్ కేంద్రంగా మంచిర్యాల**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే అభివృద్ధి, వాణిజ్యపరంగా మంచిర్యాల పట్టణం వేగంగా విస్తరిస్తోంది. జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత పట్టణంలో బ్యాంకింగ్ సేవలు కూడా గణనీయంగా విస్తరించాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ), ఐసీఐసీఐ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌తో పాటు పలు ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు తమ శాఖలను ఏర్పాటు చేసుకున్నాయి. ప్రధాన బ్యాంకు శాఖలతో పాటు పట్టణంలోని వివిధ కాలనీలు, పరిసర ప్రాంతాల్లో కూడా బ్రాంచిలు, ఏటీఎంలు ఏర్పాటు కావడంతో ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువయ్యాయి. దీంతో సెలవు రోజులను మినహాయిస్తే ప్రతిరోజూ బ్యాంకు శాఖలు ఖాతాదారులతో రద్దీగా కనిపిస్తున్నాయి. ఉద్యోగులు, పెన్షనర్లు, వ్యాపారులు, రైతులు, చిన్నతరహా వ్యాపారులు, సంస్థలు ఇలా అన్ని వర్గాల ప్రజలు నిత్యం బ్యాంకింగ్ సేవలను వినియోగిస్తున్నారు.

**వ్యాపార లావాదేవీలపై ప్రభావం పడే అవకాశం**

మంచిర్యాల పట్టణం ప్రధాన వాణిజ్య కేంద్రంగా అభివృద్ధి చెందడంతో ప్రతిరోజూ పెద్ద మొత్తంలో బ్యాంకింగ్ లావాదేవీలు జరుగుతున్నాయి. వ్యాపార సంస్థల చెల్లింపులు, ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు, రుణ వాయిదాలు, చెక్కులు, నగదు లావాదేవీలు తదితర పనులు బ్యాంకులతో ముడిపడి ఉన్నాయి. ముఖ్యంగా నెలాఖరు సమీపిస్తున్న సమయంలో వ్యాపారులు, సంస్థలు, ఉద్యోగులు తమ చెల్లింపులు, బ్యాంకు పనులను ముందుగానే ప్రణాళిక చేసుకోవాల్సిన అవసరం ఉంది.

**డిజిటల్ సేవలు అందుబాటులో ఉన్నా..**

సమ్మె సమయంలో యూపీఐ, ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్




బ్యాంకింగ్, ఐఎంపీఎస్ వంటి డిజిటల్ సేవలు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. అయితే సాంకేతిక సమస్యలు లేదా ఏటీఎంలలో నగదు కొరత వంటి పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్నందున పూర్తిగా ఆన్‌లైన్ సేవలపైనే ఆధారపడకుండా, అత్యవసర నగదు అవసరాలకు ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని సూచిస్తున్నారు.

**ఖాతాదారులకు కీలక సూచనలు**

బ్యాంకు సమ్మెకు ముందు అవసరమైన నగదును ఏటీఎం లేదా బ్యాంకు ద్వారా తీసుకోవడం, చెక్కులు మరియు ఇతర ముఖ్యమైన పత్రాలను ముందుగానే సమర్పించడం, రుణ వాయిదాలు, బీమా, విద్యుత్, ఇతర అత్యవసర చెల్లింపులకు గడువు ఉంటే ముందుగానే పూర్తి చేయడం, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు పనిచేస్తున్నాయా లేదా పరిశీలించుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి. మొత్తంగా బ్యాంకుల సమ్మెతో పాటు వరుస సెలవులు రావడంతో మంచిర్యాల జిల్లా ఖాతాదారులు అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఏర్పడింది. చివరి నిమిషంలో బ్యాంకు శాఖల వద్దకు వెళ్లి ఇబ్బందులు పడకుండా తమకు అవసరమైన బ్యాంకింగ్ లావాదేవీలను ముందుగానే పూర్తి చేసుకోవడం ద్వారా సమ్మె ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని బ్యాంకింగ్ వర్గాలు సూచిస్తున్నాయి.

# కోల్ ఇండియా బోనస్‌పై అక్టోబర్‌లో నిర్ణయం?

**అపెక్స్ జేసీసీ వేదికగా తుది చర్చలకు సన్నాహాలు..**

**కోర్టును ఆశ్రయించిన ఐఎన్‌టీయూసీ**

**మంచిర్యాల, 23,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** కోల్ ఇండియా సంస్థలోని నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి చెల్లించాల్సిన పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ (పీఎల్ఆర్) లేదా ఎక్స్‌గ్రేషియా (బోనస్)పై నిర్ణయం తీసుకునే ప్రక్రియ వేగం పుంజుకుంది. అక్టోబర్ మొదటి వారంలో అపెక్స్ జాయింట్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం నిర్వహించి బోనస్‌పై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.సాధారణంగా కోల్ ఇండియా నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల బోనస్‌పై చర్చలు స్టాండర్డైజేషన్ కమిటీ వేదికగా జరిగేవి. అయితే జాయింట్ బైపార్టైట్ కమిటీ ఫర్ ది కోల్ ఇండస్ట్రీ పదకొండో వేతన ఒప్పందం కాలపరిమితి ముగియడంతో ఈసారి అపెక్స్ జాయింట్ కన్సల్టేటివ్ కమిటీ వేదికగా బోనస్ నిర్ణయించే అవకాశం ఉందని ట్రేడ్ యూనియన్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**ఆగస్టు 3 సమావేశం నేపథ్యం...**

ఆగస్టు 3న జరిగిన అపెక్స్ జాయింట్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో ఇద్దరు ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు బోనస్ చర్చలకు అపెక్స్ జాయింట్ కన్సల్టేటివ్ కమిటీయే సరైన వేదికగా పేర్కొన్నట్లు సమాచారం. దీంతో ఈసారి బోనస్ చర్చలు ఏ వేదికపై జరుగుతాయన్న అంశంపై ఆసక్తి నెలకొంది.

**బోనస్ చర్చల్లో భాగస్వామ్యంపై ఐఎన్‌టీయూసీ న్యాయపోరాటం**

బోనస్ చర్చల్లో తమ భాగస్వామ్యాన్ని కొనసాగించేందుకు ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకులు కలకత్తా హైకోర్టును ఆశ్రయించారు. 2025లో కలకత్తా హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల ఆధారంగా ఈ ఏడాది కూడా బోనస్ చర్చల్లో పాల్గొనే అవకాశం కల్పించాలని ఐఎన్‌టీయూసీ ప్రయత్నిస్తోంది. గత ఏడాది కూడా ఇదే న్యాయపరమైన ఉత్తర్వుల ఆధారంగా బోనస్ చర్చలకు ఐఎన్‌టీయూసీ ప్రతినిధులకు అవకాశం లభించినట్లు ఆ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత బోనస్ చర్చల్లో ఐఎన్‌టీయూసీ భాగస్వామ్యం ఉంటుందా లేదా అన్నది కూడా ప్రాధాన్యం సంతరించుకుంది.

**గత ఏడాది రూ.1.03 లక్షల బోనస్**

2025 సంవత్సరానికి కోల్ ఇండియా, దాని అనుబంధ సంస్థల్లోని నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు రూ.1,03,000 పర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ బోనస్‌గా ప్రకటించారు. గత ఏడాది నిర్ణయించిన మొత్తంతో పోలిస్తే ఈసారి ఎంత బోనస్ ప్రకటిస్తారన్నదానిపై ఉద్యోగులు, ట్రేడ్



యూనియన్లలో ఆసక్తి నెలకొంది. అక్టోబర్ మొదటి వారంలో జరిగే సమావేశం అనంతరం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బోనస్‌పై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అయితే అధికారిక సమావేశం, తుది నిర్ణయం వెలువడే వరకు బోనస్ మొత్తాన్ని ఖరారైనదిగా పరిగణించలేమని కార్మిక వర్గాలు అంటున్నారు.

## ఆర్ఎస్ఎస్ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాటం



**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి** ఆర్ఎస్ఎస్ ఫాసిజం, సామ్రాజ్యవాదం, కార్పొరేట్ ఆధిపత్యానికి వ్యతిరేకంగా బహుముఖ ప్రజా పోరాటాలను నిర్వహించాలని సీపీఐ(ఎంఎల్) రెడ్‌స్టార్ 13వ జాతీయ మహాసభ నిర్ణయించినట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోగార్ల తిరుపతి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయచూర్‌లో ఈ నెల 16 నుంచి 20 వరకు జరిగిన మహాసభలు విజయవంతంగా ముగిశాయని చెప్పారు. దేశ వనరులు, ప్రజల జీవనోపాధిపై కార్పొరేట్ ఆధిపత్యం పెరుగుతోందని పేర్కొన్నారు. మత, కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటాలను బలోపేతం చేయాలని మహాసభలో నిర్ణయించినట్లు తెలిపారు. మహాసభ ఆమోదించిన కార్యక్రమాలకు అనుగుణంగా జిల్లాలో ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.

## క్యాబ్ ఎక్కుతుండగా ముద్దుపెట్టుకున్న సెక్యూరిటీ గార్డ్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ మహిళా సాఫ్ట్‌వేర్ ఉద్యోగి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సెక్యూరిటీ గార్డ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందిరానగర్ ప్రాంతంలో ఈ ఘటన వెలుగుచూసింది. ఓ మహిళా సాఫ్ట్‌వేర్ ఉద్యోగి క్యాబ్ ఎక్కేందుకు ప్రయత్నిస్తుండగా, రాజ్‌కుమార్ అనే సెక్యూరిటీ గార్డ్ ఆమె వద్దకు వచ్చాడు. ఒక్కసారిగా ఆమెను పక్కకు లాగి బలవంతంగా ముద్దు పెట్టుకున్నాడు. ఈ ఆకస్మిక పరిణామంతో గ్భ్రాంతికి గురైన బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సంఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. ఫుటేజ్ ఆధారంగా నిందితుడిని ఝార్ఖండ్‌కు చెందిన రాజ్‌కుమార్‌గా గుర్తించి, అదుపులోకి తీసుకున్నారు. పారిపోయిన నిందితుడు జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన సెక్యూరిటీ గార్డు రాజ్‌కుమార్‌గా గుర్తించిన పోలీసులు, సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా, టెక్నాలజీ సాయంతో అతడిని అరెస్ట్ చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేపట్టారు. నిందితుడిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. నడిరోడ్డుపై జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

## రైతుల పోరాటంతోనే ప్రభుత్వం దిగొచ్చింది: జూరాల నీటి విడుదలపై కేటీఆర్

**హైదరాబాద్ :** జూరాల ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు అధికారులు నీటిని విడుదల చేసిన పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. "పోరాడితే పోయేదేమీ లేదు.. బానిస సంకెళ్లు తప్ప" అనే ప్రసిద్ధ నినాదాన్ని గుర్తుచేస్తూ... తమ హక్కుల సాధన కోసం రోడ్డెక్కిన పాలమూరు అన్నదాతల పోరాట పటిమ గొప్పదని కొనియాడుతూ సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. కాలువలకు నీరు అందక పంట పొలాలు ఎండిపోతున్న విపత్కర పరిస్థితుల్లో రైతులు చేసిన సమరశీల పోరాటం అత్యంత స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. రైతాంగ సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఈ ప్రభుత్వాన్ని రైతులు ముల్లుగర్రతో తట్టి నిద్రలేపి, నీటిని విడుదల చేసేలా పరుగులు పెట్టించారని కేటీఆర్ ప్రశంసించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ నిర్బంధాలను సైతం ఎదుర్కొని రైతులకు అండగా నిలిచిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చెన్నూరు నియోజకవర్గాన్ని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతా

### రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

### చెన్నూరు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న మంత్రి





**మంచిర్యాల, 23,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** చెన్నూరు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బుధవారం నిర్వహించిన వినాయక నిమజ్జన వేడుకల్లో రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. జైపూర్, భీమారం, చెన్నూరు మండలాల్లో పర్యటించిన ఆయన ఆయా ప్రాంతాల్లోని వినాయక మండపాలను సందర్శించి గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. చెన్నూరు పట్టణంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన నిమజ్జన శోభాయాత్రలో మంత్రి పాల్గొన్నారు. నవరాత్రుల పాటు పూజలందుకున్న లంబోదరుడిని సాగనంపేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పట్టణంలోని పెద్ద చెరువులో జరిగిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పట్టణంలోని ప్రధాన వీధులన్నీ భక్తుల జయజయ ధ్వానాలు, 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో మారుమోగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గంలో వినాయక నిమజ్జన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయని తెలిపారు నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు .ఇప్పటికే పుష్కరాల పనులను ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. పెద్ద చెరువులోని శివాలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి రూ.17 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయించుకున్నట్లు వెల్లడించారు. పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు ఇప్పటికే కొనసాగుతున్నాయని తెలిపారు .రోడ్డు వెడల్పు పనుల్లో ఉపాధి కోల్పోయిన వారికి పట్టణంలో షాపులు నిర్మించి కేటాయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో షాపులు కోల్పోయిన వారికి షాపులు కేటాయించలేదని, వారికి కూడా షాపులు నిర్మించి ఇస్తానని వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పోలీసు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు .

# గణేష్ నిమజ్జనోత్సవాల్లో పాల్గొన్న సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు



**మంచిర్యాల,23, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 35, 9వ డివిజన్లలో బుధవారం నిర్వహించిన గణేష్ నిమజ్జనోత్సవాల్లో మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ లు పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ మర్రి శ్రీలత--రాజమౌళి దంపతులతో పాటు డివిజన్ ప్రజలు సురేఖ ప్రేమ్‌సాగర్‌రావును శాలువాతో ఘనంగా సత్కరించారు. గణనాథుడి ఆశీస్సులతో మంచిర్యాల నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటి విడుదల

### గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మంచిర్యాల, 23,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** గణేష్ నిమజ్జనం కార్యక్రమాల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి దిగువకు నీటిని విడుదల చేయనున్నట్లు విభాగం నంబర్ 7, రామగుండం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. రవీంద్ర చారీ తెలిపారు. దీంతో ప్రాజెక్టు దిగువన ఉన్న గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రాజెక్టు దిగువన గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు, రైతులు, మత్స్యకారులు, గొర్రెల కాపరులు, పల్లెకారులు, గణేష్ నిమజ్జనానికి వచ్చే భక్తులు నది ఒడ్డుకు లేదా నదీ ప్రవాహ ప్రాంతాల్లోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా సంబంధిత అధికారులు సూచించిన నిర్దేశిత ప్రదేశాల్లోనే నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించాలని, భద్రతా చర్యలను పాటించడంతో పాటు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. రవీంద్ర చారీ విజ్ఞప్తి చేశారు.